


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 219 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 10 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## కేటీఆర్‌పై ముగిసిన ఏసీబీ విచారణ..



హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో ఏసీబీ విచారణ ముగించింది. ఈరోజు దాదాపు ఆరున్నర గంటలపాటు విచారించారు. ఈ కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి..
## మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం



తిరువనంతపురం: కేరళలోని ప్రసిద్ధ శబరిమలను రూ.1,033.62 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్ రూపొందించారు. మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని

## ఇంత మోసమా..
## వైసీపీ మార్క్ మాయాజాలం..



దర్శి సాగర్ కాలువ నుంచి పైపులైన్ ద్వారా నీటిని తెచ్చుకోవడం పొదిలి ప్రజల చిరకాల స్వప్నం. ఆ కలను తాము నిజం చేస్తున్నామంటూ వైసీపీ ప్రభుత్వం గతంలో డాంబికాలు పలికింది. అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి స్వయంగా పనులు ప్రారంభిస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు. చోటామోటా నేతల నుంచి ప్రజాప్రతినిధులు వరకు అందరూ అది తమ కీర్తిగా చెప్పుకున్నారు.

## వారిద్దరిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్



తిరుపతి, జనవరి 09: తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. ఈ సందర్భంగా వారిద్దరికి పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలి సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు.

## తిరుపతి స్విమ్స్ లో చికిత్స పొందుతున్న తొక్కిసలాట
# బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

### తిరుపతిలో విషాదం

టోకెన్ జారీ కేంద్రాల వద్ద

ఆరుగురి మృతి

క్షతగాత్రులతో మాట్లాడి వివరాలు

తెలుసుకున్న సీఎం చంద్రబాబు





తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 40 మంది వరకు భక్తులు గాయపడడం తెలిసిందే. క్షతగాత్రులకు తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇవాళ తిరుపతి వచ్చిన సీఎం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రికి వద్దకు చేరుకుని, అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారిని అడిగి తొక్కిసలాట వివరాలు తెలుసుకున్నారు. గాయాలతో బాధపడుతున్న ఆ భక్తులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. భక్తులు త్వరగా కోలుకోవాలని కోరు కుంటున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు



- విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి
- ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రధాని మోదీ ఆనందం వ్యక్తం
- చంద్రబాబు రాష్ట్రంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

విశాఖపట్నం, జనవరి 09: విశాఖపటాన్ని ఐటీకి ప్రధాన కేంద్రంగా తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అందులో భాగంగా త్వరలో ఐటీ దిగ్గజ సంస్థలు.. విశాఖపట్నంకు రానున్నాయని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయని చెప్పారు. మిగతా..2లో

## ఈ నెల 13 నుంచి 23 వరకు విదేశాల్లో పర్యటించనున్న రేవంత్



రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు

ఏసీబీ కోర్టు అనుమతి

పాస్ పోర్టును ఆరు నెలల పాటు

అప్పగించాలని కోరిన రేవంత్

రేవంత్ అభ్యర్థనను అంగీకరించిన కోర్టు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతించింది. ఈ నెల 13 నుంచి 23వ తేదీ వరకు రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్ లకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తన పర్యటనకు అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు ఆయన పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. కేసు నేపథ్యంలో ఆయన తన పాస్ పోర్టును ఏసీబీ కోర్టుకు అప్పగించారు. విదేశీ పర్యటనల నేపథ్యంలో తన పాస్ పోర్టును ఆరు నెలల పాటు తనకు అప్పగించాలని కోర్టును కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన కోర్టు... జులై 6వ తేదీ లోగా పాస్ పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## భూభారతి చట్టానికి గవర్నర్ ఆమోదం..

- భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం




హైదరాబాద్, జనవరి 9: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది.

## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

- తిరుపతిలో నిన్న రాత్రి తొక్కిసలాట
- ఆరుగురు భక్తుల మృతి
- రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా బైరాగిపట్టెడ వెళ్లిన పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న వైనం





తిరుపతి : విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... నేరుగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. తిరుపతిలో నిన్న రాత్రి పద్మావతి పార్కు వద్ద ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో... పవన్ కల్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు.

## తిరుపతి మృతుల కుటుంబాలకు
# రూ.25 లక్షల సాయం...

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట

ఆరుగురి మృతి... 35 మందికి గాయాలు

తిరుపతిలో చంద్రబాబు ప్రెస్ మీట్



తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. నేడు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై నిప్పులు చెరిగారు. ఘటన స్థలిని స్వయంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదార్చారు. ఈ ఘటనలో ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసిన చంద్రబాబు... మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. ఈ సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు... కీలక నిర్ణయాలు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున టీటీడీ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. ఆరుగురు మృతుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్యం మెరుగయ్యే వరకు వైద్య ఖర్చులు భరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గాయపడిన మరో 33 మందికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. మిగతా..2లో

## గోవింద నామాలు పలికే చోట మృత్యుఘోష.. షర్మిల ఆగ్రహం



- వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు
- తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్
- తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు

విజయవాడ, జనవరి 9: తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. మిగతా..2లో

## ముగిసిన ఏసీబీ విచారణ...

### ఇది ఒక చెత్త కేసు అని చెప్పాన్న కేటీఆర్

- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ పై ఆరోపణలు
- నేడు ఏసీబీ ముందు విచారణకు హాజరైన కేటీఆర్
- దాదాపు ఆరున్నర గంటల పాటు విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్
- కొత్త ప్రశ్నలేమీ అడగలేదని వెల్లడి
- ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని స్పష్టీకరణ




ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ నేడు ఏసీబీ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. ఏసీబీ అధికారులు దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్ ను ప్రశ్నించారు. కేటీఆర్ పై విచారణను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణ సందర్భంగా, కేటీఆర్ ను ఏసీబీ డీఎస్పీ మాజిద్ ఖాన్ ప్రశ్నించారు. విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని వెల్లడించారు. ఏసీబీ అధికారులకు విచారణలో సహకరించానని తెలిపారు. ఇది ఒక చెత్త కేసు అని, రాజకీయ కక్షపూరిత కేసు అని విచారణ అధికారులకు చెప్పానని వెల్లడించారు. మిగతా..2లో

వార్త తెలుగు దినపత్రిక
శుక్రవారం - 10 - జనవరి- 2024

# ప్రధాని మోదీ పర్యటన.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ప్రపం చంలోనే విశాఖను గర్వ కారణమైన నగరంగా తయారు చేయాలని ముందుకు వెళుతోన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం వేదికగా డిజిటల్ టెక్నాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతోంది. రెండో రోజు గురువారం జరుగుతోన్న ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నిన్న విశాఖపట్నంలో ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభ నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని గుర్తు చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రధాని మోదీ ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఉత్తరాంధ్రవాసుల చిరకాల కోరిక దక్షిణ కోస్తా రైల్వే జోన్ ముఖ్య కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపన చేశారన్నారు. ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మార్చే ప్రాజెక్టులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించే అవకాశం తనకు రావడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తు బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఐటీతోపాటు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. చంద్రబాబు రాష్ట్రంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఈ సందర్భంగా యువతకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపు నిచ్చారు.

# ముగిసిన ఏసీబీ విచారణ...

మొదటి పేజి తరువాయి

ఇటువంటి అసంబద్ధమైన కేసులో ఎందుకు విచారణ జరుపుతున్నారని అడిగానని కేటీఆర్ వివరించారు. ఏసీబీ అధికారులు కొత్త ప్రశ్నలేమీ అడగలేదని, వారడిగిన ప్రశ్నలకు నాకున్న అవగాహన మేరకు జవాబులు ఇచ్చాను అని తెలిపారు. మళ్లీ ఎప్పుడు పిలిచినా, ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తానని చెప్పానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై కేటీఆర్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏసీబీతో పాటు ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది.

# రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి.. మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం

మొదటి పేజి తరువాయి

మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశ పనులకు రూ. 600.47 కోట్లు, 2028-2033 మధ్య చేపట్టనున్న రెండో దశ పనులకు రూ. 100.02 కోట్లు, 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు కేటాయించనున్నారు. కాగా, అయ్యప్ప స్వామి సన్నిధానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతకు భంగం కలుగకుండా లేఅవుట్ ప్లాన్ రూపొందించినట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాంతాన్ని ఎనిమిది జోన్‌లుగా విభజించినట్లు పేర్కొంది. మకరవిళక్కు (మరక జ్యోతి) దృశ్యాలు కనిపించేలా, భక్తుల రద్దీని నియంత్రించేలా రెండు ఓపెన్ ప్లాజాలు నిర్మించనున్నట్లు వెల్లడించింది. మరోవైపు అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్‌ను రూపొందించారు. ఈ మార్గంలో షెల్టర్లు, విశ్రాంతి భవనాలు నిర్మిస్తారు. రోడ్డుకు రెండు వైపులా అత్యవసర వాహన లేన్, పర్యావరణ పునరుద్ధరణ కోసం బఫర్ జోన్‌లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 47.97 కోట్ల వ్యయంతో ట్రెక్ రూట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తొలి దశ పనులకు రూ.32.88 కోట్లు, రెండో దశ పనులకు రూ.15.50 కోట్లు కేటాయించనున్నారు. కాగా, పంపా అభివృద్ధికి రూ.207.48 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు. మొదటి దశకు రూ. 184.75 కోట్లు, 2028-33 మధ్య రెండో దశ పనులకు రూ.22.73 కోట్లు కేటాయిస్తారు. శబరిమల మాస్టార్ ప్లాన్ ప్రకారం పంపా, ట్రెక్ రూట్ అభివృద్ధికి కలిపి మొత్తం రూ. 255.45 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

# తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం...

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనలో గాయపడిన 35 మందికి తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షతగాత్రులను వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. తిరుపతిలో టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భక్తులు తిరుమలలో క్యూలైన్లలో ఉంటే దైవ చింతనలో గడుపుతారని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులకు పెంచారని, ఎందుకు పెంచారో తెలియదని అన్నారు. ఏదేమైనా, మొదటి నుంచి ఉన్న సంప్రదాయాలు మార్చడం మంచిదికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని అభిలషించారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలోనూ అపచారం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి అంటే ప్రజల్లో భక్తి రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పవిత్ర పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకోవాలన్న భావన ప్రజల్లో అంతకంతకు పెరుగుతోందని తెలిపారు. పవిత్ర దినాల్లో దర్శనాలు సాఫీగా చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత నాలుగైదేళ్లుగా జరిగిన విషయాలన్నింటినీ ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామని... ప్రసాదాలు, అన్నదానం, కాటేజీలు... ఇలా అనేక అంశాలను సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పరంగా, అధికారుల పరంగా సామర్థ్యాలు పెంచుకోవాల్సి వస్తే, పెంచుకుంటామని అన్నారు. ఈవో శ్యామలరావుకో, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికో దీన్ని ఆపాదించలేమని, వాళ్లు ఎగ్జిక్యూటివ్ లుగా, ఈయన చైర్మన్ గా వచ్చారు అని వివరించారు. వాళ్లు వేరే వ్యవస్థల నుంచి ఇక్కడికొచ్చారని, వాళ్లు ఇంతకుముందు ఇలాంటి జాబ్ లు చేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే టీటీడీకి విభిన్నమైన కోణాలు ఉన్నాయని... ప్రజల మనోభావాలు, ఇతర సెంటిమెంట్లు ఉన్నాయని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# కనపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెడితే.. ఆ బుద్ధిరాదు.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు..!

కనపుపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెట్టినా దాని బుద్ధి మారదంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘ కేసు లేదు పీసు లేదు. ఇది ఒక లొట్టపీసు కేసు మాత్రమే. ఇందులో ఇంకా ఏం లేదు. ఈడికేలి పైసా పోయింది.. అక్కడ పైస ఉన్నది. అవినీతి ఎక్కడ జరిగిందని అడిగితే నీళ్లు నములుతున్నరు. అందుకే నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్న. నీకు పైశాచిక ఆనందం ఉంది. నేను జైలుకు వెళ్లినకాబట్టి అందరినీ జైలుకు పంపాలనే నీకు ఆనందం. నేను విదేశాలు తిరిగి పెట్టుబడులు తెచ్చినకాబట్టి నాకు విదేశాల స్థాయిలో రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలని నాకుంది. నీకు, మాకు తేడా అదే'నన్నారు.

నిన్ను ఎవరూ ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..

‘ప్రపంచపటంలో హైదరాబాద్, తెలంగాణను పెట్టాలని మా నాయకుడు కేసీఆర్, మా కమిట్‌మెంట్. మేం నీలాగా రూ.50లక్షలతో దొరికిన దొంగలం కాదు. నీలా లుచ్చా పనులు చేసినోళ్లం కాదు. నీకు భయపడేవారు బీఆర్ఎస్ పార్టీలో, తెలంగాణలో ఎవరూ లేరు. ఇది నేను చెప్పడం కాదు.. మీరంతా చూస్తున్నరు. రాష్ట్రంలో ఎవరూ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి కింద చూస్తలేదు. ఎవరైనా ఏమన్నా అంటే కేసులు పెట్టి లోపటేస్తరు. ఆయనెవరో పేరు మరిచిపోయారని నేను అనను. ఎందుకంటే నిన్ను ఎవరూ గుర్తుపడుతలేరు. సంవత్సరం అయినా కూడా నిన్ను ఎవరూ దేకపోతే నేనేం చేయాలి? అందుకే పెద్దలు ఎప్పుడో చెప్పారు. కనపు సింహాసనమున శునకమును కూర్చుండబెడితే.. దానికి ఆ బుద్ధి రాదు. అందుకే భయపడేది లేదు. బాధపడేది లేదు. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తా'నన్నారు.

ఇది లొట్టపీస్ కేసే..

‘మీరంతా (బీఆర్ఎస్ శ్రేణులు) తదేక దీక్షతోని మన నాయకుడు కేసీఆర్ చెప్పినట్లుగా ఉద్యమంలో ఎంత కమిట్‌మెంట్‌తో పని చేసినమో.. అదే కమిట్‌మెంట్‌తో ముందుకు వెళ్దాం. వాళ్లు ఎన్ని ప్రశ్నలు వేసినా.. ఎన్ని సవాళ్లు విసిరినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. కొత్త కొత్త కేసులు పెట్టినా భయపడేది లేదు. తలవంచేది లేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ. ఎవరు ఏమనుకున్నా సరే.. ఇది లొట్టపీసు కేసే. ఆయన లొట్టపీసు ముఖ్యమంత్రే. బరాబర్ కొట్లాడుదాం.. గట్టిగా ముందుకు వెళ్దాం. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. మైసూర్ బోండాలో ఎంత మైసూర్ ఉంటదో.. ఈ కేసులో ఉంది. కేసు లేదు తొక్క లేదు' అన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రశ్నలు పంపిస్తడేమో..



ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు విచారణకు పిలిచారా? అని పలువురు ప్రశ్నించగా.. వాళ్ల వద్ద అడిగేందుకు ప్రశ్నలు లేవని.. రేవంత్‌రెడ్డి మళ్లీ పంపిస్తే పిలిస్తారు కావొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ‘ఇందులో ఏం ఉందని అడుగుతున్నరని తాను ఏసీబీ అధికారులను అడిగానన్నారు. ఫైల్ అందులో నుంచి ఇండ్లకు.. ఇండ్ల నుంచి అండ్లకు వెళ్లింది నీకు తీలుసా? అని అడుగుతున్నారని, ఒక మంత్రిగా తెలంగాణ బాగును కోరే వ్యక్తిగా.. నేను నిబ్బతతో మా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు ఈ-రేస్ ఇక్కడ ఉండాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పానన్నారు. ఒక పైసా అవినీతి, చిన్న తప్పుకానీ చేయలేదని.. చేసినట్లు మీ కేసులో మీరే రుజువు చేయలేకపోతున్నారని అన్నట్లు తెలిపారు. అక్రమ కేసు బనాయించి నాలుగు రోజులు జైలులో పెట్టాలనే పైశాచిక, శునకానందం నీకు (సీఎం) ఉంటే.. ఉండొచ్చు. కానీ, భయపడేది ఎవరూ లేరని, తమకు న్యాయస్థానాలపై విశ్వాసం ఉందని, న్యాయస్థానాల్లో తేల్చుకుంటామని.. మళ్లీ పిలిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు ఎక్కడివారంతా అక్కడ ప్రజాసమస్యలపై ప్రస్తావిస్తూ ముందుకు వెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కేటీఆర్‌పై ముగిసిన ఏసీబీ విచారణ..

మొదటి పేజి తరువాయి



అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు తెలిపారు కేటీఆర్. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

ఈ కేసులో రూ. 55 కోట్లు

కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించడానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పూర్తి విచారణ కోసం కేటీఆర్ ఈరోజు ఉదయం ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట న్యాయవాది రామచంద్రరావు కూడా హాజరయ్యారు. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

రాజకీయ వర్గాల్లో..

ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు.

# భూభారతి చట్టానికి గవర్నర్ ఆమోదం..

మొదటి పేజి తరువాయి




భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది.

ఇంత మోసమా.. వైసీపీ మార్క్ మాయాజాలం..

ఆర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు.

# గోవింద నామాలు పలికే చోట మృత్యుఘోష.. షర్మిల ఆగ్రహం

మొదటి పేజి తరువాయి



గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీటీడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు అంటూ మండిపడ్డారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష వినిపించిందన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలన్నారు. వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏపీసీసీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట... కోట్లాది హిందువుల ఆరాధ్య దేవుడు, కలియుగ దైవం వెంకన్న క్షేత్రానికి మచ్చ తెచ్చి పెట్టాయన్నారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. కాగా.. వైకుంఠ ద్వార దర్శనం కోసం టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ల వద్ద గత అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. మరికొంతమంది గాయపడగా.. ప్రస్తుతం వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

తిరుపతి ఘటనకు కారణం అదేనా.. వాళ్లను మందలించిన సీఎం

మృతుల కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలను రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. అలాగే ఆస్పత్రులకు వెళ్లి క్షతగ్రాలను పరామర్శించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. కాసేపటి క్రతమే తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన చంద్రబాబు.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి ప్రకారం ప్రతిఒక్కరూ పనిచేయాలని.. ఇది క్షమించాల్సిన తప్పు కాదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు.

# ఇంత మోసమా.. వైసీపీ మార్క్ మాయాజాలం..

మొదటి పేజి తరువాయి



అనుకున్నదే తడువుగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే ఈ పనులకు అసలు ఆర్థికశాఖ అనుమతే లేదు. దీంతో విషయం తెలిసి కాంట్రాక్టర్ కాడి కించేశారు. ఇప్పటివరకు రూ.30కోట్ల మేర ఖర్చుపెట్టినట్లు పేర్కొంటున్న అతను తన పెట్టుబడి కూడా వెనక్కు వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకే ఉత్తుత్తి జీవోలు

అభివృద్ధి పనులు చేపట్టకుండానే చేసినట్లు చూపి ప్రజలను మభ్యపెట్టడం వైసీపీకే చెల్లుతోంది. వెలిగొండ పూర్తికాకుండానే జాతికి అంకితం చేస్తున్నామని అప్పటి సీఎం జగన్ రెడ్డి గొప్పలు చెప్పారు. ఐదేళ్ల పాలనలో కనీసం 10 శాతం పనికూడా చేయలేదు. అదే విధంగా దర్శి-కొత్తరెడ్డిపాలెం నుండి పైప్‌లైన్ ద్వారా పొదిలి పెద్దచెరువుకు నీరు తెచ్చి మండల ప్రజల నీటి కష్టాలు తీరుస్తానన్నారు. రూ.50.13 కోట్లతో ఉత్తుత్తి జీవో విడుదల చేశారు. ఇప్పుడు ఆ జీవోకు ఆర్థిక అనుమతులు లేవని స్పష్టమైంది. ఇప్పటి కూటమి ప్రభుత్వం పంతాలకు పోకుండా నిధులు విడుదల చేయించి పనులు పూర్తిచేయిస్తాం.

**- కందుల నారాయణరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే**

## పొదిలి ప్రజలకు శాపంగా..

సక్రమంగా అనుమతులు తీసుకో కుండా ఎన్నికలకు ముందు హడావుడిగా వైసీపీ ప్రభుత్వ పెద్దలు చేసిన మాయాజాలం పొదిలి ప్రజలకు శాపంగా మారింది. ఏళ్లుగా వెంటాడుతున్న తాగునీటి సమస్య తీరుస్తామంటూ ఆ పార్టీ నేతలు ప్రగల్భాలు పలికి చివరకు చేతులెత్తేశారు. అధికారులు నేతల బాటలోనే సాగారు. పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టరు పనులు అప్పగించారు. తీరా ఎంబుక్ చేసే సమయంలో పథకం బండారం బయటపడింది. దీంతో సదరు కాంట్రాక్టర్ లబోదిబోమంటూ పనులను అర్ధంతరంగా నిలిపేశారు. వివరాల్లోకి వెళితే.. దర్శి సాగర్ కాలువ నుంచి పైపులైన్ ద్వారా పొదిలి పెద్దచెరువుకు నీటిని నింపి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం గతంలో వైసీపీ ప్రభుత్వం రూ.50.13కోట్ల అంచనాలను ప్రతిపాదించింది. ఈ పనులకు 2022లో పరిపాలన అనుమతులు ఇచ్చింది. దీంతో ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిదులు ఆగమేఘాల మీద టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. 2023 ఏప్రిల్‌లో మార్కాపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అప్పటి సీఎం జగన్ పర్చువల్ విధానం ద్వారా భారీ రక్షితనీటి పథకానికి శిలాఫలకం ఆవిష్కరించారు.

## అప్పట్లో భారీగా సంబరాలు..

ప్రజల ఆకాంక్షల మేరకు వైసీపీ హామీ ఇచ్చినట్లు రక్షితనీటి పథకాన్ని ప్రారంభించి పొదిలి ప్రాంత ప్రజల చిరకాలవాంచ నేరవేర్చామని ఆర్భాటంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి పర్యటన తరువాత స్థానిక వైసీపీ నాయకులు అత్యుత్సాహంగా రక్షితనీటి పథకం తెచ్చిన ఘనత మాదేనంటూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసి నానా హంగామా చేశారు. ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టును రఘురామ పైపలు కంపెనీ దక్కించుకుంది. కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థ పైపులైన్ నిర్మాణ పనులను చురుగ్గా చేపట్టింది. ఇప్పటివరకు రూ.10 కోట్ల మేర పనులు పూర్తిచేశారు. ఇక్కడే కథ మరో మలుపు తిరిగింది. చేసిన పనులకు ఎం బుక్ రికార్డ్ చేసే సమయంలో ఈ పైపులైన్ వర్క్‌కు అసలు ఆర్థిక శాఖ అనుమతులు లేవని బయటపడింది. దీంతో లబోదిబోమనడం కాంట్రాక్టర్ వంతైంది.

## ఎంబుక్ చేయడం కష్టమే..

ప్రభుత్వం ఇచ్చిన జీవో నకలు కింది భాగంలో ఆర్థిక అనుమతులు ఉన్నట్లు పొందుపర్చకపోవడంతో ఎం-బుక్ రికార్డ్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. ఆర్థిక అనుమతులు లేకుండా టెండర్లు పిలవడంపై అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్లు తెల్లముఖం వేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టెండర్ల ప్రక్రియ ఎలా నిర్వహించారని ప్రజలు మండిపడుతున్నారు.

## ఎనిమిది నెలలుగా నిలిచిన పనులు..

ఎంబుక్ నమోదు కష్టం కావడంతో సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలో నిలిపివేశారు. ఏడెనిమిది నెలలుగా పనులు నిలిచిపోవడంతో పొదిలి ప్రజల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రస్తుత శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తిచేయిస్తామని పేర్కొంటున్నారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ఈ విషయం వెల్లడించారు. మొత్తం మీద వైసీపీ ప్రభుత్వం పశ్చిమప్రాంత ప్రజలను మభ్యపెట్టిందనే విషయం తేటతెల్లమైంది. ఒకవైపు పనులు పూర్తికాకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం వంటి గారడీలు వైసీపీకే చెల్లుతాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

## జీవో ఆధారంగానే పనులు

గత ప్రభుత్వ పాలనలో జరిగేషన్ శాఖ నుంచి రూ.50.13 కోట్లు పైపులైను పనులకు జీవో విడుదలైంది. దాని ఆధారంగానే టెండర్లు పిలిచారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థలకు పార్ట్ పేమెంట్ కోసం ఎం-బుక్ నమోదు చేస్తుండగా ఆర్థికశాఖ అనుమతులు లేవని స్పష్టమైంది. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో అనుమతులు వస్తాయి. పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం

## కుప్పాల పల్లెలో లేగ దూడల మహోత్సవం..



(కదిలించే వార్త) జనవరి 09: వేంపల్లిమండల పరిధిలోని కుప్పాల పల్లె గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో 42 కృత్రిమ గర్భ దారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లేక దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి, రెండో , మూడోవ బహుమతు లు దూడల యజమానులకు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో పులివెందుల ఉప సంచాలకులు డా? మంగేశ్వరరావు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సహాయ సంచాలకులు, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎడాదికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు. కడప డా? శివ రామిరెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్ధరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ.. 850/- రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోలన్నారు డా? సాదిక్ భాష మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డా? బొజ్జ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు,దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు, ఈ కార్యక్రమములో ఏ హెచ్ ఏ వనజ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు...

## తిరుపతిలో భక్తుల మృతికి
# టీటీడీ బాధ్యత వహించాలి

**జనవరి 8 టిటిడి చరిత్రలో చీకటి రోజు**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 09: బుధవారం తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జనవరి 8వ తేదీ టీటీడీ చరిత్రలో ఒక చీకటి రోజు అన్నారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్లు ఇచ్చే సమయంలో జరిగిన తొక్కిసలాటలో తిరుపతి వైరాగి పట్టెడు కేంద్రం వద్ద ఆరు మంది చనిపోవడం అందులో ఐదు మంది మహిళలు కావడం బాధాకరమన్నారు అధికారుల పోలీసుల వైఫల్యం సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావతం కాకుండా టిటిడి యాజమాన్యం ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తులసి రెడ్డి అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇద్దరు ధ్రువకుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం ,రామకృష్ణ, ఉత్తన్న, భద్రి వేమయ్య ,లడ్డు, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా, మదర్, వినయ్ ,సాయి ,వెంకట్,తేజ, హేమంత్ తదితరులు ఉన్నారు.

## చక్రాయపేటలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి
## రాచారాయ స్వామి ఆలయములో ఉత్తర ద్వారా దర్శనం



చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 09:స్థానిక వెంకటేశ్వర స్వామి రాచరాయ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా ప్రవేశ దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి ఓబుల్ రెడ్డి లు ఓ ప్రకటనలో తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజామున 5 గంటల నుండి స్వామివారిని మేల్కొల్పి ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు అనంతరం భక్తులకు వైకుంఠ ద్వార సర్వదర్శనానికి అనుమతించబడునని చెప్పారు. కావున ప్రతిభక్తుడు దేవుని మీద భక్తితో మంచి హృదయంతో ఈర్ష ద్వేషాలను వదిలి మంచి మనసుతో స్వామి దర్శనం చేసుకొని వారి కృపకు పాత్రులు కావాలని కమిటీ చైర్మన్ రామాంజనేయరెడ్డి మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి లు కోరారు మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి వచ్చిన భక్తులకు ప్రసాదాలు. ఏర్పాటు చేశారు భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## దళితులపై దాడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 09: తనకల్లు మండలం తనకల్లు పంచాయతీలోనీ మధిరధిగోపతిని వారిపల్లిలో కాపురం ఉంటున్న బూచుపల్లి జ్యోతి భర్త వీరనారాయణ, మాస్తేపల్లి లక్ష్మీనరసమ్మ భర్త ఎం శివన్న వీరిని దారికి అడ్డగించి దాడి చేయడం జరిగింది అని అగ్ర కులస్తుడైనటువంటి కోలా నాగరాజు తండ్రి వెంకటస్వామి, అతని భార్య ప్రతిభ వీరు ఇద్దరూ దళితులను కులము పేరుతో దూషించి దాడి చేసినారు గాయాలతో ఉన్న వారిని వెంటనే ఆసుపత్రి తరలించి చికిత్స చేయించడం జరిగినది అని దళితులపై దాడులను అరికట్టాలని స్థానిక ఎస్సై గోపి ఎస్సి ఎస్టీ మానటరింగ్ సభ్యులు బుధవారం వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, ఆరుద్ర శ్రీనివాసులు, చెరుకూరి గంగులయ్య మరియు కదిరి డివిజన డివిఎంసి మెంబర్ బసెట్టి రవీంద్ర, కృష్ణప్ప, రైతు సంఘం వివి రమణ,సీపీఎం నాయకుడు ఎం శివన్న,సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప బి. శంకర నారాయణ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కార్మికుల ఆవేదన
## నాలుగు నెలలుగా జీతాలు లేక సంక్షోభం

జీవీఎంసీ కాంట్రాక్టు కార్మికుల ఆవేదన నాలుగు నెలలుగా జీతాలు లేని సమస్యకు పరిష్కారం కావాలి



విశాఖ జీవీఎంసీ (కదిలించే వార్త) జనవరి 09: బీ విశాఖపట్నం నగర పాలక సంస్థలో లోడర్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 600 కుటుంబాలు ఆర్థికంగా క్షీణించిపోతుండగా, వారి పిల్లల విద్య, కుటుంబ ఆహార అవసరాలు కూడా నిలిచిపోయాయి. కార్మికులు వాపోయారు, "తినడానికి సరైన ఆహారం లేక, పిల్లల చదువులు నిలిచిపోయాయి. ఇంటి అద్దెలు కట్టలేక, ఆవాసాల నుంచి వెలివేసే పరిస్థితి వచ్చేసింది. ఇది మా జీవితాలను ముంచేసే పరిస్థితిగా మారింది. జీతాలు చెల్లించడంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ప్రధాన కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. "చెల్లింపుల కోసం అనేకసార్లు కాంట్రాక్టర్లను సంప్రదించాము. కానీ స్పందన లేదు. సంబంధిత అధికారులను కూడా ఆశ్రయించాము, కానీ ఫలితం రాలేదు," అని వారు వాదించారు. ఈ విషయమై కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, "జీతాల విషయంలో మరింత ఆలస్యం అన్యాయం. పండుగ సమయానికి మాకు జీతాలు అందించండి. లేకపోతే, ఉద్యమం ఉద్ధృతం చేస్తాము," అని హెచ్చరించారు. జీతాల ఆలస్యం కారణంగా 600 కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో తినడానికి సరైన ఆహారం, పిల్లల విద్యకు ఆటంకం ప్రభుత్వ జోక్యం తప్పనిసరి సమస్యను ఎదుర్కొంటున్న కార్మికులను మద్దతు ఇస్తూ, యూనియన్ నేతలు ప్రభుత్వాన్ని వెంటనే జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి," అని వారు స్పష్టం చేశారు. కార్మికులు జీతాలు లేక ఇబ్బంది పడడం కేవలం వారి వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు. నగర పారిశుద్ధ్య నిర్వహణలో గందరగోళం ఏర్పడితే, అది ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించవచ్చు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కార్మికులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారంగ ఇవ్వాలి..



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: తిరుమల వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల నేపథ్యంలో తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యం పై విచారణ చేయాలి. మృతుల కుటుంబాలకు టీటీడీ లో శాశ్వత ఉద్యోగం కల్పించాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం కల్పించి, ఆర్థిక సహాయం చేయాలి. ఇటువంటి అవాంచనీయ ఘటనలకు తావీయకుండా టిటిడి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు ే యాలి. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం, టీటీడీ అండగా ఉండాలి.ప్రజాసంకల్ప వేదిక రాష్ట్రకమిటీ అవినీతి నిరోదక విభాగం రాష్ట్రలి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.ఖాజామోదిన్ తెలిపారు

## బాలికలు రక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
## -సిడిపిఓ శ్రీదేవి



కూడేరు (కదిలించే వార్త) జనవరి 09: బాలికలు రక్షణ నైపుణ్యాన్ని పెంపొంది ంచుకోవాలని ఉరవకొండ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి పిలుపు నిచ్చారు. గురువారం కూడేరులోని హైస్కూల్ లో బాలికలకు స్వీయ రక్షణ-భద్రతపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు మానసిక ,ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .ఎవరైనా లైంగిక దాడులకు పాల్పడితే స్వీయ రక్షణతో సులువుగా బయటపడవచ్చన్నారు. తర్వాత ఏ విధంగా స్వీయ రక్షణ పొందాలో కరాటే మాస్టర్ షేక్షావలి ప్రాక్టికల్గా అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు ,అమ్మాయిలపై ఏ రకమైన దాడులు జరుగుతాయో వారా వాహిణి కళాజాత బృందం ప్రతినిధి పురుషోత్తం కంటికి కట్టినట్టు వివరించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పిడి ఆక్కులన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రబీలో పంట వేసిన ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరి

లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల (కదిలించే వార్త) జనవరి 09:లింగాల మండలంలోని రైతు సేవ కేంద్రంలో రైతు సేవ కేంద్ర సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలను మాత్రమే పంట నమోదు చేయాలనీ అలాగే పంట నమోదు జాబితాను రైతు సేవ కేంద్రం వారిగా సోషల్ ఆడిట్ నిర్వహించలని, పంట నమోదు జాబితాలో ఎటువంటి తప్పిదాలు చేసిన సంభంధిత సిబ్బంది పైన చేర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తోటి ఈ కేవైసీ వేపించుకోవాలని సిబ్బందికి సూచించారు.అంతేకాకుండా పీఎం కిసాన్ ఫీజికల్ వెరిఫికేషన్ కూడా కంప్లీట్ చేయాలనీ ఆయన తెలియచేసారు. అలాగే వ్యవసాయ సాఖలో అమలు చేస్తున్నా ప్రతి పథకం రైతులకు చేరు వేయడంలో ముందు ఉండాలని రైతు సేవ కేంద్ర సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సేవ కేంద్ర సిబ్బంది. విక్టోరియా రాణి, హరి శిల్ప, హరిత, మౌనిక, ప్రసన్న,హుస్సేన్, పవన్ కళ్యాణ్, జగదీశ్వర్ రెడ్డి, గోపి, పాల్గొన్నారు.

## కలలు కనవద్దు బాబుగారు ఢిల్లీ పీఠం ఆమ్ఆద్మీపార్టీ దే




(కదిలించే వార్త) జనవరి 09: వేంపల్లి ప్రధాన మంత్రి మోడీ గారి విశాఖపట్నం పర్యటన లో భాగంగా నిర్వహించిన సభలో మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సభలో మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికలలో గెలిచేది బీజేపీ నే అనడం హాశనీయం అని ఆమ్ఆద్మీపార్టీ కడపజిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా జిల్లా కో-కన్వీనర్ దాదా పీర్ అన్నారు ఈసందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వం అసమర్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రజలుమిమ్మల్ని అధికారంలోకి తెచ్చారని మీరు ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకంలో తల్లికి వందనం ఆడబిడ్డ నిధి ఉచిత బస్సు వంటి ఇవ్వాలిసిన పథకలు ఇంకా ఇవ్వలేదు అవి ఎప్పుడు ఇస్తారో చెప్పాలిసింది పోయి ఢిల్లీ లో ఎవరు అధికారంలోకి వస్తారో చెప్పడం నవ్వు కొనే అంశం అని అన్నారు గతంలో మీ ప్రభుత్వంలోనే ఇదే మోడీ ప్రభుత్వంలోనే ఢిల్లీలో అ రోజు ధర్మాపోరాటం దీక్షకు మద్దత్తు ఇచ్చి మీకు ఆంధ్రప్రదేశ్ లో ప్రచారం చేసింది ఇదే ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే అరవింద్ కేజిరివా గారే అంశం అధికారంలో ప్రభుత్వంలో ఉన్నారు గా బహుశా గుర్తు పెట్టుకోకపోవచ్చు గుర్తు పెట్టుకోండి కూటమి మొత్తం ఏకం ఐవచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ని అరవింద్ కేజిరివా గారిని ఓడించడం ఎవడి వల్ల కాదని రహమతుల్లా అన్నారు మోడీ గారు గోబోల్ లీడర్ అయితే మన దేశ ఏకానమిక్ గ్రోత్ ఎందుకు నెలమాటం అయిందో సమాధానం చెప్పండి బాబు గారు అంటూ రహమతుల్లా సూటిగా కోషన్ చేశారు మరియు ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు ఇచ్చిన హామీలు తల్లికి వందనం ఆడబిడ్డ నిధి ఉచిత బస్సు పథకం ఎప్పుడు అమలు చేస్తారో తెలుపలి అంటూ రహమతుల్లా డిమాండ్ చేశారు

## శ్లోక స్కూల్లో కన్నుల పండుగ గా సంక్రాంతి సంబరాలు.



(కదిలించే వార్త) జనవరి 09: శ్లోక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల అందమైన నృత్య ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి పతంగుల ఆట పిల్లల ఉత్సాహాన్ని మరింత పెంచింది రంగవల్లులు మహిళల సృజనాత్మకతను చూపించాయి భోగిమంట పిల్లలకు సాంప్రదాయ విలువలను గుర్తు చేసింది. ఈ సందడిలో తల్లిదండ్రుల హాజరు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది వారు పిల్లల ప్రతిభను చూసి ఎంతో గర్వంతో ఆనందించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని గుర్తుచేస్తూ సంప్రదాయాలు సంస్కృతి పట్ల ప్రేమ పెంపొందించుకోవాలని సందేశాన్ని అందించారు సంక్రాంతి పండుగ అందరికి సంతోషాలు ఆనందాలు నింపాలని కోరుకుంటూ పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన అధ్యాపకులకు కరస్పాండెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ వీరారెడ్డి ప్రిన్సిపల్ రమేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# సంగమేశ్వర స్కూల్లో
# ఘనంగా సంక్రాంతి సంబరాలు





కూడేరు (కదిలించే వార్త) జనవరి 09: కూడేరులోని శ్రీ సంగమేశ్వర కాన్వెంట్ స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ లోకనాథ్ సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరించారు. సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి వేడుకలను ఏ విధంగా జరుపుకుంటారో పిల్లలకు తెలియజేశారు. విద్యార్థినిలు వేసిన రంగురంగుల ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాధరి విద్యాసంస్థ లో
## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాల నిర్వహణ



పులివెందల (కదిలించే వార్త) జనవరి 09: ఆంగ్ల నూతన సంవత్సరం లో తెలుగువారి తొలి పండుగ, పాడిపంటలు ఇంట వెల్లివిరిసే సందర్భంగా, సకుటుంబ సపరివార సమేతంగా, బంధుమిత్రులతో, స్నేహితులతో కలసి సంబరంగా జరుపుకొనే సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు పులివెందుల పట్టణంలోని శ్రీ విద్యాధరీ పాఠశాలలో బుధవారం జనవరి 8వ తేదీన ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను, నేటి తరం చిన్నారులకు పాఠశాల స్థాయినుండే తెలపాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ ముందస్తు ఉత్సవాలను ఎంతో సంబరంగా, ఆడంబరగా నిర్వహించడం జరిగిందని పాఠశాల సీ.ఈ.ఓ. డి.భానుప్రకాశ్, కరెస్పాండెంట్ పి. నాగరాజు గారు తెలియజేసారు. ఈ ముందస్తు పండుగ ఉత్సవాలలో భాగంగా, పేడతో ప్రాంగణాన్ని అలికి అందమైన రంగు రంగుల ముగ్గులతో, గాలిపటాలతో, పచ్చటి మావిడాకులు, మరియు బంతిపూల తోరణాలతో, పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, గ్రామీణ వాతావరణాన్ని తలపించే సెట్టింగులను వేసి, భోగిమంటలు వెలిగించి వాటిచుట్టూ సంప్రదాయ నృత్యాలు చేయడం, భోగిపళ్ల తో చిన్నపిల్లలకు తలంటు పోయడం, కుండలో పాలు పొంగించి, బియ్యం, బెల్లం వేసి పొంగలి చేయడం, హరిదాసుల, సోదెమ్మల వేషాలు, వంటి సాంప్రదాయ బద్ధమైన అనేక కార్యక్రమాల నిర్వాహణతోపాటు, అనేక సంక్రాంతి పాటలకు విద్యార్థినీవిద్యార్థుల నృత్య ప్రదర్శనలు అన్నీ కనులవిందుగా సాగాయి. ఈ కార్యక్రమాలన్నింటిలోవిద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ తెలియజేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

## కోవరంగుట్టపల్లి లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



సింహాద్రిపురం (కదిలించే వార్త) జనవరి 09: తెలుగువారి ఇంట పాడిపంటలు వెల్లివిరిసే సందర్భంగా సకుటుంబ సపరివారంగా బంధు మిత్రులతో స్నేహితులతో కలిసి సంబరంగా జరుపుకునే తొలి పండగ "సంక్రాంతి" ఈ పండుగ ప్రాశస్త్యాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను మన చిన్నారులకు పాఠశాల స్థాయి నుండే తెలియజేసే విధంగా, సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు "సంక్రాంతి సంబరాలను" ప్రధానోపాధ్యాయులు ఎన్. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణ లొ ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర



సౌజన్యంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రాంగణం అంతా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా వివిధ రంగవల్లులతో, గొబ్బె మ్మలతో మామిడి తోరణంలతో, అందంగా అలంకరించడం జరిగింది తరువాత ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా సింహాద్రిపురం మండల విద్యాశాఖదికారి - 2 శ్రీమతి వి. శారదదేవి సంక్రాంతి పండగ సంబరాలను టెంకాయలు కొట్టి పూజలు ప్రారంభించి న తర్వాత ఎం ఈ ఓ ,ఉపాధ్యాయులు కలిసి చిన్నారులందరికి రేగుపండ్లు, పూలు, చిల్లర కలిపి వారి తలమీద పోసి ఆశీస్సులు అందించిన తర్వాత చిన్నారులచేత ముగ్గులమీద పెట్టిన గోబ్బేమ్మల చుట్టూ సంక్రాంతి పాటలకు డాన్స్ వేయడం జరిగింది. తరువాత గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. తర్వాత పోటీలలో గెలుపొందిన విజేత లకు బహుమతుల ప్రధానం శ్రీమతి శారదదేవి మేడం ద్వారా ఇవ్వడం జరిగింది. తరువాత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ శారదదేవి, ప్రధానోపాధ్యాయులు ఎన్ రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర, లక్ష్మీగౌరీ, ప్రశాంతి, అంజలి, మారుతీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి. రాజేశ్వరరెడ్డి , విద్యాకమిటీ చైర్మన్ పి శివకుమార్,సి ఆర్ పి సురేంద్రనాథ్ రెడ్డి, అంగన్ వాడి కార్యకర్తలు సుబ్బలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు

## ఫాతిమా షేక్ వర్ధంతి జయంతులను సావిత్రిబాయి
## పూలే తో సమానంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి.

**జయంతి సందర్భంగా ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా..**




కడప (కదిలించే వార్త) జనవరి 09: ఆధునిక భారత లో తొలి ముస్లిం ఉపాధ్యక్షురాలు ఫాతిమా షేక్ 194వ జయంతి సభ ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమెకు చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ భాష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే విధంగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా షేక్ వర్ధంతి జయంతులను సావిత్రిబాయి పూలే తో సమానంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన అన్నారు. ఆధునిక భారతదేశంలోని మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన ఆమె బహుజన పిల్లలకు పూల్స్ పాఠశాలలో విద్యను అందించడం ప్రారంభించింది. జ్యోతిరావు సావిత్రీబాయి పూలే ఫాతిమా షేక్తో కలిసి అణగారిన వర్గాలలో విద్యను వ్యాప్తి చేసే బాధ్యతను చేపట్టారు అని ఆయన అన్నారు. ఇంతటి త్యాగమూర్తి అయినా షేక్ ఫాతిమా లు రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోవడం బాధాకరమన్నారు. వారిద్దరితో సమానంగా అన్ని పాఠశాలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫాతిమా షేక్ జయంతి వర్ధంతులను నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుకున్నారు. త్యాగమూర్తుల చరిత్ర మూలను పడకుండా ఇదివరకే పాఠ్యాంశాలలో చేర్చాలని అదేవిధంగా ఫాతిమా షేక్ వర్ధంతి జయంతులను సావిత్రిబాయి పూలే తో సమానంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ షాజహాన్, సయ్యద్ చాన్ భాష, స్థానిక నాయకులు బాబ్జాన్, ఇమ్రాన్, అల్లాబకాస, ఎస్ఎస్ షంషీర్ రమణ జిలాన్ తదితరులు పాల్గొన్నారు..

## తిరుమల ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.సుందరరామరాజు**




కడప(కదిలించే వార్త) జనవరి 09: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తిరుమల ఘటనలో భక్తులు ఆరు మంది చనిపోవడం జరిగిందని , ఘటనకు కారకులైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందరరామరాజు డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలోని ఓంశాంతి నగర్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రణాళిక లేకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా భక్తులను అనుమతించడం వల్లే ఘటన జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం డిఎస్పీని మాత్రమే బాధ్యుడిగా చూపి ఘటనకు డిఎస్పీని కారకులం చేయడం హేయమైన చర్య అని ఆయన వాపోయారు. టిటిడి అధికారుల యొక్క నిర్లక్ష్యం , ఒక ప్రణాళిక లేకుండా వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు జారీ చేసే విషయంలో గేట్లు ఎత్తడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు వాపోయారు. ప్రతి సంవత్సరం జరిగే వైకుంఠ ఏకాదశి కి ప్రభుత్వం అంచనాలు లేకుండా ,నిర్దిష్ట ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్ సినిమా తొక్కిసలాటలో హీరో అరెస్టును ప్రభుత్వ చర్యలను సమర్థించారని మరి ఈఘటన లొ చర్యలు తీసుకోవడంలో ఉప ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నారని వారు ప్రశ్నించారు, మృతి చెందిన కుటుంబాలకు టిటిడి ఒక్కొక్కరికి కోటి రూపాయలు అలాగే గాయపడిన 34 మందికి 10 నుంచి 20 లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించి ఆదుకోవాలని లేనియెడల ప్రజా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ రెడ్డి విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శిలు సుబ్బమ్మ, హిమబిందు, అరుణ కుమారి, విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాదులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక
## కళాశాల లో"జాతీయ సేవా పథకం కార్యక్రమం




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు గురువారం అనగా 09 జనవరి న గ్రామంలో "ఆహార ఉత్పత్తులలో కల్తీని కనుగొనే ప్రదర్శన" నిర్వహించారు అనంతరం "వ్యయసాయ మరియు ఉద్యాన శాఖాధికారులతో రైతులు చర్చా కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి నాగలక్ష్మి, ఉద్యాన అధికారి శ్రీ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తులలో కల్తీని కనుగొనే ప్రదర్శనలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొని పాలు, చెక్కెర, ఉప్పు, పసుపు పొడి, కారం పొడి, నెయ్యి, పచ్చి బఠాణి, కంది పప్పు, మినప పప్పు, మిరియాలు, తేనె, మొదలగు ఆహార పదార్థాలు కల్తీని సులభమైన పద్దతిలో ఎలా కనుగోవాలో కొందరు గ్రామస్థులకు ప్రదర్శన చేసి చూపారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు వ్యయసాయ మరియు ఉద్యాన శాఖాధికారులు పరిష్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, కె.సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: పులివెందుల లోని నారాయణ పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, గెలుపొందిన జీ. మనస్విని 6 వ తరగతి, యూహిత రెడ్డి 7 వ తరగతి, వి .ప్రజ్వాలా రెడ్డి 8వ తరగతి, సి. ఊర్వి 9 వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అనంతరం చిన్నారులకు భోగి పళ్ళుపోసి ఆశీర్వదించారు ,భోగి మంటలు వేసి కోలాటాలు ఆడి, గాలిపటాలు ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ జీ ఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ విశిష్టత గురురించి వివరించి ఇది మన సంస్కృతి సంప్రదాయం ప్రకారం జరుపుకునే పండుగ అని ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి , అకాడమిక్ డీన్ భాస్కర్ . ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి ,విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



## సత్యన్న సేన ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సిమోడల్ పేపర్లు పంపిణీ



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 09: శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం పరిధిలో ని,జెడ్ పి హెచ్ ఎస్ కోటపల్లి పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొం దించబడిన ఎస్ ఎస్ సిమెటీరియల్ విద్యార్థులకు సత్యన్న సేన సభ్యులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సంకు వెంకట రమణ ,పాఠశాల ఉపాధ్యాయులు ,యుటిఎఫ్ నాయకులు ఎస్ గణేష్,బాలకృష్ణ అలాగే సత్యన్న సేన సభ్యులు పాల్గొనడం జరిగింది. సత్య కుమార్ వై

## 10 తేదీన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు.




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: పులివెందుల పట్టణంలో వెలసిన మధ్యరంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపారు. పదో తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు, మహా కుంభాభిషేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే భక్తుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు పులివెందుల పురవీధులలో భక్తులకు సందర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

### 13వ తేదీన గోదాదేవి శ్రీ రంగనాథల కళ్యాణం.

సంక్రాంతి ఉత్సవాలు కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



సింహాద్రిపురం (కదిలించే వార్త) జనవరి 09: సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొజ్జాయిపల్లె లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి ప్రజలకు, మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని, నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజార్ ఖలీల్ భాషా, ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరీ ఆశా కార్యకర్త శ్రీలత పాల్గొన్నారు.

## సరస్వతి విద్యా మందిరంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




పులివెందుల(కదిలించే వార్త) జనవరి 09: పులివెందులలోని పార్నపల్లి రోడ్డు నందు ఉన్న శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ సంబరాలను పాఠశాల కమిటీ సభ్యులు డి రామచంద్ర రెడ్డి , వెంకట్రామిరెడ్డి రత్నమయ్య గారు మరియు పాఠశాల అకడమిక్ ఇన్చార్జ్ దస్తగిరి పాల్గొన్నారు. చిన్నపిల్లలు హరిదాసు, రైతన్న వేషంలో చూడ ముచ్చటగా పాల్గొన్నారు. పెద్ద పిల్లలతో రంగవల్లి ముగ్గులు కార్యక్రమం నిర్వహించారు. భోగి మంటలు వేయించడం గాలిపటాలు ఎగుర వేయడం జరిగింది .అలాగే నర్సరీ పిల్లలకి(మూడు సంవత్సరాల పిల్లలకి) భోగి పండ్లు వేశారు . ఈ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమానికి పిల్లలని చక్కటి అలంకరణ చేసి పంపించినందుకు పోషకులకి యాజమాన్యం మరియు కమిటీ తరుపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.వి రాజ్యలక్ష్మి అన్నారు.

## ఎమ్మార్పీఎస్ గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ జాబితాలో పేర్లు లేని వారిని తప్పులను సరిచేసి జాబితాలో పేర్లు చేర్చాలని వినతి పత్రం అందించడం జరిగింది




రాయదుర్గం (కదిలించే వార్త )జనవరి 9. ఈరోజు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టినటువంటి కులగనన సచివాలయంలో ఎస్సీ జాబితాన ఆధ్వర్యంలో విస్తృతంగా రాయదుర్గం మండలం గ్రామదట్ల... వీరాపురం.... వంక... తదితర గ్రామాల పర్యటన చేయడం జరిగింది అలాగే జాబితాను పరిశీలించడం జరిగింది జాబితాలో తప్పొప్పులను సరిచేసి పేర్లు కొంతమంది లేవు వాటిని కూడా చేర్చాలని గ్రామ సచివాలయ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కులగణనపై ఈనెల 12వ తేదీ వరకు మరొక్కసారి వకాశం కల్పించింది కనుక ప్రతి మాదిగ పల్లెలో దండోరా వేయించి తెలియజేయాలని కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండల నాయకులు భీమరాజు మాదిగ గలగల శ్రీను మాదిగ.. మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు గోపాల్.. రాయదుర్గం మండల నాయకులు గ్రామదట్ల కోటి... వన్నూరప్పజి తదితరులు కుల పెద్దలు పాల్గొన్నారు

## టిటిడి దుర్ఘటన అత్యంత విషాదకరం. తులసిరెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి.



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 09: తిరుపతిలో తొక్కిసలాటలో చనిపోయిన వారి పవిత్రాత్మ లకు ప్రశాంతిని ప్రసాధించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 8 వ తేదీ టిటిడి చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. ఒ వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకన్లు ఇచ్చే సందర్భంగా జరిగిన తొ క్కిసలాటలో తిరుపతి బైరాగి పట్టెడు కేంద్రం వద్ద బుద్ధేటి నాయుడు,మల్లికా,రజనీ,శాంతి,రాజేశ్వరి,నిర్మల అను 6 మంది చనిపోవడం,అందులో 5 గురు మహిళలు కావడం బాధాకరం అన్నారు. అధికారుల,పోలీసుల వైఫల్యం,సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టిటిడి యాజమాన్యం, ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు అన్నారు. ఒ సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ,ఉత్తన్న, బద్రి, వేమయ్య, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా, మధార్, వినయ్, సాయి, వెంకట్, తేజ,లడ్డు,హేమంత్ తదితరులు ఉన్నారు.

# టీటీడీ ఛైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి!!

**తొక్కిసలాట.. ఎవరి పాపం – ఎవరికి శాపం..!?**
**స్వామివారి భక్తుల మరణం బాధాకరం..**
**వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి..**
**తిరుమలలో ఏర్పాట్లులో లోపాలు లేకుండా చూడాలి**
**రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి డిమాండ్**



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: తిరుమల స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని.., రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని.., చైర్మన్ వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్లు జారీ కేంద్రాలు సమాచారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు.. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం.. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి.. వీలైతే వారి కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు నష్టపరిహారం మరియు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభుత్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ప్రకటన జారీ చేశారు...!

## నేడు బండలాగుడు పోటీలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 09: పులివెందుల మండల పరిధిలోని ఓలిమెళ్ల గ్రామంలో నేడు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉలిమెళ్ల గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా పులిమెల్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు బండ లాగుడు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 వేల రూపాయలు అందజేశారు రెండో బహుమతిని నాలుగో బహుమతి తొండూరు మండలం గోటూరు కు చెందిన బాలగంగి రెడ్డి 20 వేల రూపాయలు అందజేయనున్నారు. ఐదో బహుమతిని నరసింహారెడ్డిలు అందజేయనున్నారు ఆరో బహుమతి రాచమల్లు మహేశ్వర్ రెడ్డి 6000 రూపాయలను అందజేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు బూచిపల్లి సీతారామ కోలాట బృందంచే కోలాటం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఉదయం 9 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ముక్కోటిఏకాదశి ఉత్సవాలు నేడు



కదిరి పట్టణము,!(కదిలించే వార్త) జనవరి 09: శ్రీసత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ వైకుంఠద్వారములో 10.01.2025 వతేది తెల్లవారుజామున 3.30 గంటల నుండి శ్రీవారి దర్శనము ప్రారంభమగును నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము, చారిత్రాత్మకంగా వాసికెక్కిన ప్రశిద్ధిమైన వైష్ణవ క్షేత్రం. శ్రీమన్నారాయడు (ఖాద్రీ నృసింహుడు) వైకుంఠ ద్వారా (ఉత్తర రాజగోపురము) ఉత్తర ద్వారములో శ్రీదేవి భుదేవి సమేతముగా వసంత వల్లభుల స్వామి వార్ల దర్శనము ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భముగా శుక్రవారము రాత్రి 1.30 ఆలయం తలుపులు తెరచి, శ్రీవారి పాత్రశుద్ధి గావించి ధనుర్మాస కైంకర్యములు 2.00 గంటలకు పూర్తి చేసి ప్రాతః కాల నివేదన బలిహరణము పరివార దేవతామూర్తుల ఆరగింపుగావించి ఉత్తర, దక్షిణ గోపురముల మంటప పుణ్యావచనము, శ్రీవారిని తిరుచ్చియందు వేంచేపచేసి అలంకరణ గావించి ఉత్తర ద్వారములో శ్రీస్వామి వారిని





తెల్లవారుజామున 10.01.2025 వ తేదీ శుక్రవారము తెల్లవారుజామున 3.00 గంటలకు వేంచేయిపుచేసి మహామంగళ హారతి అనతరము భక్తులకు 3.30 గంటల తరువాత ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేయడమైనది. కావున యావన్మంది భక్తులు తెలియజేయునది ఏమనగా ముక్కోటి ఏకాదశి పండుగా సందర్భముగా శ్రీస్వామి వారిని దర్శించుకొనుటకు ఉచిత దర్శనము, పత్యేక దర్శనము క్యూలైన్లు వేరువేరుగా ఏర్పాటుచేయడమైనది. భక్తులందరూ శ్రీస్వామి వారి దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా వెండిదండి శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణాధికారి తెలపడమైనది.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలపై ముఖ్యమంత్రికి లేఖ



వరంగల్ (కదిలించే వార్త) జనవరి 09: నల్లవెల్లి మండలంలో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందాకా 19 నెలలుగా కష్టాలు పడుతున్న కార్మికులను వెంటనే ప్రభుత్వం గుర్తించాలని జిల్లా కార్యదర్శి బట్ట సాంబయ్య డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు ప్రభుత్వం గుర్తించి వెంటనే కార్మికుల వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగింది

## యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి ...

### ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్




వరంగల్ జిల్లా,(కదిలించే వార్త) జనవరి 09: సాకరాశి కుంట జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ఉపాధ్యాయులు, అకడమిక్ సిబ్బంది నియామకం , ప్రమోషన్ కోసం కనీస అర్హతలు,ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ యుజిసి మార్గదర్శకాలను రద్దు చేయాలని అన్నారు ప్రస్తుతం పాలకులు విశ్వవిద్యాలయాలను కేంద్రీకరించి కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు తక్షణమే యుజిసి మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇర్ఫాన్, రహేల్, ఉదయ్, అర్జున్, వెంకటేష్, రంజిత్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ స్పోక్ పర్సన్ అఫీషియల్ జయచంద్ర రెడ్డి కి ఘన సన్మానం..



కడప (కదిలించే వార్త) జనవరి 09: వైసీపీ నాయకుడు పి జయ చంద్రారెడ్డి కి వైఎస్ఆర్సిపి స్పోకెన్ పర్సన్ ఆఫీసియల్ గా నియమించినందుకు వైఎస్ఆర్సిపి మహిళ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తులసమ్మ లు కలసి శనివారం వైసిపి జిల్లా కార్యాలయంలో అయన కు ఘనంగా పూలమాలవేసి దుశ్యాలవాతో సత్కరించడం సత్కరించారు. నాకు ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి కి జిల్లా నాయకులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను నేను ఈ పదవిని అలంకారప్రాయంగా కాకుండా వైసిపి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు జ్యోతి, మల్లేశ్వరి, పద్మావతమ్మ, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మండలంలో సోంపాలెం నాగభూషణం జన్మదిన వేడుకలు



తనకల్లు, (కదిలించే వార్త) జనవరి 09: భారీగా హాజరైన టీడీపీ తెలుగు తమ్ములు, జనసేన నాయకులు తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సోంపాల్యం నాగభూషణం పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో బీసీ నాయకుడు హరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ తనకల్లు ఎస్సీ కాలనీలో బిజెపి యువ నాయకులు సురేష్, నరేష్ అధ్వర్యంలో కేక్ కట్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేసి సంబరాలు జరుపుకున్న మహాకూటమి నాయకులు. అనంతరం కొక్కంటి క్రాస్ లోని టిడిపి యువజన నాయకులు గౌనోరి గోపి ఇంటిదగ్గర నియోజకవర్గ బీసీ సీనియర్ నేత జిల్లా నాయకులు సంపంగి గోవర్ధన్ పలువురు నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం బాణాసంచా పేలుస్తూ తమ అభిమాన



స్నేహితుడు సోంపల్లి నాగభూషణం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా బిసి నాయకులు మాట్లాడుతూ :- గత కొన్ని సంవత్సరాల నుండి టిడిపి పార్టీకి సేవ చేస్తూ పార్టీకి అన్ని విధాలుగా అండదండలుగా నిలుస్తూ




మండలంలోని 17 పంచాయతీలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీక సేవ చేసిన నాగభూషణం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ఆనందంగా గడిపామని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి మేము హాజరయ్యామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కె.వి రమణ, రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీరాశి వేమ నారాయణ, హాస్పిటల్ కమిటీ నెంబర్ శ్రీనివాసులు, జంబులింగేశ్వర కమిటీ చైర్మన్ వెంకటరమణ, సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,ఓబులేసు, కదిరప్ప, రంగప్ప,మునిస్వామి, నాయి బ్రాహ్మణ రమేష్, హరి,షాహిర్ భాష, రైతు సంఘం రమణ, బిజెపి నాయకులు సురేష్,నరేష్,బీసీ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్,మండల బీసీ సంగం నాయకులు కనికొండ నరసింహులు,అశోక్, వెంకటేష్,శ్రీనివాసులు, వెంకటేష్,గంగులమ్మ, రమణమ్మ,ఈశ్వరమ్మ, రమాదేవి,గంగన్న, లక్ష్మన్న,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




రణస్థలం (కదిలించే వార్త) జనవరి 09: రణస్థలం మండల కేంద్రంలో సూర్య స్కూల్ లో గణంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ సంబరాలలో ఎచ్చర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించవలసిన బాధ్యత అవసరం మనందరి పైన ఉందన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాథరావు మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో ఇటువంటి సంబరాలు చేపట్టి రాబోయే తరాలకు మంచి భవిష్యత్ అందించేందుకు ఉపాద్యాయులు గురుతర బాధ్యత వహించాలన్నారు.





ఈ పాఠశాల యాజమాన్యం శ్రీమతి మణి మేడమ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎ గారితో పాటు కూటమినేతలు అధికారులు పాల్గొన్నారు. ముందుగా చిన్నారులకు తల్లితండ్రులు ఉపాద్యాయులు బోగిపాలు పోసారు. విద్యార్థులు చేపట్టే సాంస్కృతి క కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లితండ్రులు స్థానికులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## వైసీపీ రవి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్బుల్ శ్రీను..



కడప (కదిలించే వార్త) జనవరి 09: వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి ని జమ్మలమడుగు నియోజకవర్గ "వైసిపి సెక్రెటరీ ఆక్టివిటీస్" ఎన్నికైన "సాత్రి మార్బుల్ శ్రీను" శనివారం వైసిపి జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా "మార్బుల్ శీను" మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ని ఘనంగా దుశ్యాలవాతో సత్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన జిల్లా అధ్యక్షునికి జిల్లా నాయకులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను నేను ఈ పదవిని అలంకారప్రాయంగా కాకుండా పేద ప్రజలకు, వైసిపి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని నా శాయశక్తుల వారి ఎదుగుదలకు కృషి చేస్తానని "సాత్రి మార్బుల్ శ్రీనివాసులు" తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు వైసిపి నాయకులు వి సత్యబాబు, బి రాజు తదితరులు పాల్గొన్నారు..

## రీ సర్వే గురించి బోనాల గ్రామంలో రైతులకు అవగాహన




లింగాల (కదిలించే వార్త) జనవరి 09: లింగాల మండలంలో బోనాల గ్రామంలో రీ సర్వే గ్రామసభలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మన లింగాల మండలం సంబంధించి ఫస్ట్ రీసర్వే గ్రామం మీ బోనాల గ్రామంలో ఈనెల 22 వ తేదీ నుండి మీ గ్రామంలో అన్ని సర్వే నెంబర్లకు సంబంధించి రీ సర్వే చేస్తామని ఆయన అన్నారు. ఈ రైస్ సర్వేలో మూడు టీములు ఏర్పడి ఒక్కొక్క టీం రోజుకు 20 ఎకరాలు చేయాలని అలా మూడు టీములు కలిపి 60 ఎకరాలు చేయాలని గవర్నమెంట్ ఆర్డర్ అని ఆయన అన్నారు. ఇలా చేసిన తర్వాత ఇవి ఆన్లైన్లో ఫీడ్ చేయాలని అన్నారు. వీటికి సంబంధించి ప్రతి ఒక్క రైతు వీఆర్వోలకు గాని సర్వేయర్లకు గాని ప్రతి రైతు సహకరించాలని ఆయన అన్నారు. ఆ సర్వే నెంబర్లకు నోటీసులు ఇస్తాము ఆ నోటీసు ఇచ్చిన వారు మాత్రం పట్టాదార పాసు బుక్కు, ఆధార్ కార్డు, అకౌంటు, నోటీసు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,తీసుకొని వారి పొలం దగ్గరికి వస్తే అవి రెవిన్యూ వారు తీసుకుని మీ భూమి రీ సర్వే చేసి రీ సర్వే అయిన తర్వాత మీకుకొత్త పట్టాదారు పాస్ బుక్కులు వస్తాయని తాసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి, హేమలత, డిప్యూటీ రీసర్వేర్ రమణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, డివిజన్ సర్వేర్, మండల సర్వే, ప్రభావతి, విలేజ్ సర్వేయర్లు, రామ పుల్లయ్య,వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరిగడ్డి వేలం వేయబడును

కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 09:** కనేకల్ వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్ర కార్యాలయంలో ఈనెల జనవరి 10వ తేదీన వరిగడ్డిని బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఫామ్ ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు. ఎస్ ఎస్ ఎం పి డి పొంలకు చెందిన ఖరీఫ్ 2024 సీజన్ కు సంబంధించిన 140 ఎకరాల వరిగడ్డిని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అందరి సమక్షంలోన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొన్న దలుచినవారు అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ ఎస్ ఎం ఎఫ్ సేల్స్ ప్రొసీడ్స్ పేరున లక్ష రూపాయలు బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్ మాత్రమే కార్యాలయానికి సమర్పించి వేలం పాటలో పాల్గొనవచ్చని ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు.

# బాధితుడికి అండగా ఉంటాం.

-మంత్రి సవిత





ధర్మవరం,**(కదిలించే వార్త) జనవరి 09:** సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం కోడేకొండ్ల రామాపురం వద్దవ్యాన్ ఢీకొట్టడంతో 14 గొర్రెలు మృతి చెందగా, గొర్రెల కాపరి తీవ్రంగా గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పందించారు. ప్రమాదంపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తోను, పశు సంవర్ధక శాఖ జేడీ సుభదాస్ తోను మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక అందివ్వాలని స్పష్టం చేశారు. క్షతగాత్రుడు ఓబులపతి కుటుంబ సభ్యులతోనూ మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# సత్యసాయి జిల్లాలో జరిగిన ప్రమాదంపై మంత్రి అచ్చెన్నాయుడు విచారం.

-గొర్రెల కాపరి ఓబులపతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు.

-రహదారి ప్రమాదంలో గొర్రెల కాపరి ఓబులపతికి గాయాలు , 13 గొర్రెలు మృతి.

-బాధిత కుటుంబానికి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ అమలు చేసేందుకు పరిశీలించాలని ఆదేశం.



అమరావతి**(కదిలించే వార్త) జనవరి 09::** సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం కోడేకండ్ల వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి ఓబులపతి తీవ్ర గాయాలవడం, 13 గొర్రెలు మృతి చెందడం పట్ల రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన గురించి మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా పశుసంవర్ధక అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**ప్రమాదంలో తీవ్ర గాయాలయిన**



గొర్రెల కాపరి ఓబులపతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గొర్రెల కాపరి ఓబులపతి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల కొనుగోలుకు రాయితీపై రుణం అందించేందుకు అవకాశాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం.

-జిల్లా కలెక్టర్,టి .ఎస్. చేతన్

పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 09:** కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జిల్లా కలెక్టర్ టి .ఎస్. చేతన్ అన్నారు.గురు వారం జిల్లా కలెక్టరేట్ లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్నవారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా , పశుసంవర్ధక శాఖ అధికారి శుభ దాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# చీని రైతులకు పుడ్ ప్రాసెస్సింగ్ పరిశ్రమ త్వరలో అందుబాటులో కి తెస్తాము ....

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 09:** గార్లదిన్నె మండలం కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెస్సింగ్ సొసైటీ తరపున జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చీని రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,రాష్ట్ర ఫుడ్ ప్రాసెస్సింగ్ సొసైటీ అధికారి శేఖర్ బాబు , జిల్లా హార్టీ కల్చరల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర 800 కి.మీ. చేరుకున్న సందర్భంగా చీని రైతులకు ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ ఏర్పాటు కొరకు శ్రీ నారా లోకేష్ గారు హామీ ఇచ్చారు. ఈ విషయమై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రివర్యులు నారా లోకేష్ సమావేశాల్లో చర్చించినారు. గత అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ చీని ప్రాసెస్సింగ్ యూనిట్ కొరకు వినతిపత్రం అందజేసిన విషయం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గుర్తు చేశారు. ప్రాసెస్సింగ్ యూనిట్ ఏర్పాటు కొరకు రాష్ట్ర అధికారి శేఖర్ పేర్కొన్నట్లు 5 ఎకరాల భూమి సేకరణ చేస్తే, 3.5 కోట్ల రూపాయలతో వెంటనే ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్ పనులను ప్రారంభిస్తామని తెలిపినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు ధన్యవాదాలు తెలిపారు. 6 నెలల కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ , రైతు సంక్షేమానికి, అభివృద్ధి కోసం పని చేస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.



# ఇన్స్టిట్యూట్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

అనంతపురం రూరల్,**(కదిలించే వార్త) జనవరి 09:** సాంకేతిక విద్యా రంగంలో ఆధునికతను ప్రోత్సహిస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సంప్రదాయాల పరిరక్షణలోనూ అగ్రగామిగా నిలిచింది. ఈ క్రమంలో సంస్థ ప్రీ-సంక్రాంతి ఉత్సవాలను "సంక్రాంతి సంబరాలు" పేరుతో ఘనంగా నిర్వహించింది. గ్రామీణ భారతీయ సౌందర్యాన్ని, సంక్రాంతి పండుగ ప్రత్యేకతను విద్యార్థులు అనుభవించడానికి ఈ కార్యక్రమం గొప్ప వేదికగా నిలిచింది. ఈ ఉత్సవాలను విద్యార్థి కార్యకలాపాల విభాగం మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ సంప్రదాయ ప్రకారం కొబ్బరికాయ కొట్టడంతో ప్రారంభమయ్యాయి. విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక నృత్య ప్రదర్శనల ద్వారా ఆవిష్కరించారు. వీటి ద్వారా వారు పండుగ ఆవిష్కారాన్ని సజీవంగా ఉంచారు. సంక్రాంతి యొక్క ముఖ్యత్వాన్ని, గ్రామీణ జీవన శైలిని ఆవిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యంగా నిలిచింది.భోగిమంటలు, డప్పు వాయిద్యాల సమ్మేళనంతో విద్యార్థులు, అధ్యాపకులు మధురమైన అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ" సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతిలో కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది రైతుల కష్టానికి గుర్తుగా మనం జరుపుకునే పర్వదినమని స్పష్టంగా తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరుపుకునే పాడి పశువుల పూజలు, గంగిరెద్దుల



కళాకృతి, హరిదాసుల హరికథలు పండుగ మహిమాన్వితతను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా బండి రమేశ్ బాబు మాట్లాడుతూ, "సంక్రాంతి పండుగను విద్యార్థులకు సాంస్కృతిక పరంగా దగ్గర చేయడం ద్వారా మన సంప్రదాయాలను రక్షించుకోవడమే మా ఉద్దేశం," అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి జోర్దన మాట్లాడుతూ, "ఇటువంటి ఉత్సవాలు పాత తరం మరియు కొత్త తరాల మధ్య సంస్కృతిని మేళవించడానికి ఉపయుక్తంగా ఉంటాయి," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఏ ఓ డా. కె. మనోహర్ రెడ్డి, ఎస్ఏసీ కన్వీనర్ శ్రీ డి. ఆనంద్, డబ్ల్యూఈసీ కన్వీనర్ డా. ఏ. పావని, కో-కన్వీనర్లు శ్రీ మనోజ్ కుమార్, శ్రీమతి వై. మమత, హెచ్ అండ్ ఎస్ విభాగం అధిపతి డా. టి. నరసప్ప మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

-జిల్లాకలెక్టర్,టి. ఎస్. చేతన్

పుట్టపర్తి,**(కదిలించే వార్త) జనవరి 09::** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణ కు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ పీడీ, ఎన్ హెచ్, ఎన్ హెచ్ ఎ ఐ, రైల్వేలు మరియు ఆర్ బి అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే భూ సేకరణకు సంబంధించిన సమావేశాలలో కచ్చితంగా ఎన్.హెచ్, పిడి హాజరుకావాలని హెచ్చరించారు లైన్ షిఫ్టింగ్ మరియు పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని పీడీకి సూచించారు. ప్యాకేజీ 1 చిలమత్తూరు మరియు గోరంట్ల మండలంలో లైన్ షిఫ్టింగ్ పూర్తయింది మరియు భూమిని అప్పగించారు. తహశీల్దార్‌ను వ్యక్తిగతంగా సందర్శించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.చాగలేరు గ్రామ పౌరులతో మాట్లాడి భూగర్భ మార్గ సమస్యను తొలగించాలని ఎన్ హెచ్,కి సూచించారు.ప్యాకేజ్ 2 కింద లైన్ షిఫ్టింగ్ నిల్ వివరాలు సమర్పించాలి.2.7 కి.మీ అటవీ భూమి పనుల పురోగతి అవసరం.ప్యాకేజ్ 3: లైన్ షిఫ్టింగ్ వివరాలను సమీక్షించారు బుక్కపట్నం తహశీల్దార్ అన్ని సమస్యలను పరిష్కరించి, జనవరి 16న నవీకరించబడిన నివేదికను సమర్పించాలి. ప్యాకేజ్ 2:గోరంట్ల తహశీల్దార్, బుదిలి గ్రామ భూమి సమస్య ఎస్ డబ్ల్యు పిసి,



షెడ్ల మొత్తాన్ని క్లియర్ చేయాలని, నివాస గృహాలు తప్ప మిగిలిన అన్ని సమస్యలను క్లియర్ చేసి జనవరి 16న నివేదికను సమర్పించాలని ఆదేశించారు.గుమ్మయ్యగారి పల్లి గ్రామ కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూమిని ఎన్ హెచ్,కి అప్పగించి సమస్యను నివేదికలు పరిష్కరించాలని ఆదేశించారు.అటవీ భూమిలో రాయల్టీ కోసం నోట్స్ సమర్పించాలని ఏ డి,మైన్స్, పీడీ,ఎన్ హెచ్ ఎ ఐ,మరియు డిఎఫ్ఓ,కి సూచించారు కొండకమర్ల గ్రామం సమస్యను పరిష్కరించడానికి పౌరులను తెలియజేస్తూపుట్టపర్తి తహశీల్దార్ అనుబంధాన్ని జారీ చేసి, అవార్డు గ్రహీతల చెల్లింపును క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్యాకేజీ3:మలకవేమల గ్రామ భూమి సమస్య నివేదికను జనవరి 16న సమర్పించాలి. అనుబంధాలు సిద్ధమవుతున్నాయి. అన్ని అనుబంధాలను క్లియర్ చేసి అవార్డు గ్రహీతల జాబితాను సిద్ధం చేసి జాయింట్ కలెక్టర్ తో చర్చించి ప్రత్యేక చర్య చేపట్టాలని సంబంధిత ఎమ్మార్వోలను ఆదేశించారు మలకవేమల 4 ఆస్తులు పెండింగ్‌లో ఉన్నాయి, ఆర్డీవో,తో మాట్లాడి సమస్యను క్లియర్ చేయాలని ల్యాండ్ విభాగానికి సెక్షన్ సూపరింటెంట్ ను ఆదేశించారు ఆయా తాసిల్దార్ లు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత భూ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని వీలైనంతత్వరగాలబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపులు జరగాలన్నారు. రైతులు కోసం వారి వివరాలు వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్,పీడీ అశోక్ రెడ్డి డి ఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, భూసేకరణ విభాగం అధికారులు , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశీయ పత్తి పంటను పెద్దఎత్తున సాగుచేయాలి.

-జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సురక్ష, సూరజ్ అనే రెండు రకాల పత్తి పంటలు సాగు విస్తీర్ణం మరింత పెంచాలి.

-క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.

-చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత





అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 09:** దేశీయ పత్తి పంటను జిల్లాలో పెద్దఎత్తున సాగుచేయాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా సురక్ష, సూరజ్ అనే రెండు రకాల పత్తి పంటలు సాగు విస్తీర్ణం మరింత పెంచాలని చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పెద్దవడుగూరు మండలంలోని మిడుతూరు గ్రామ పరిధిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన దేశీయ పత్తి పంట పొలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్



సెక్రెటరీ కె.సునీత ఐ.ఏ.ఎస్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మహిళా రైతు సుంకమ్మ, వెంకట్ రెడ్డి ఎస్తేర్ రాణి పత్తి పంట పొలాలను వారు పరిశీలించారు. పంట ఎప్పుడు సాగు చేశారు, పంట మధ్యలో అంతర్ పంటలు సాగు చేశారా, కూలీలకు రోజు ఎంత కూలీ ఇస్తున్నారు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పత్తి పంట సాగు వల్ల అధిక దిగుబడి వచ్చిందా, ఎన్నేళ్ల నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు, తదితర వివరాలను ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత మాట్లాడుతూ దేశీయ పత్తి రకాలైన సురక్ష, సూరజ్ అనే రెండు రకాల పత్తి పంటలు సాగు చేయడం జరగగా, హైబ్రిడ్ బిటి పత్తి విత్తనాల కంటే దేశీయ పత్తి రకాల సాగు వల్ల 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి ఎక్కువ రావడం జరుగుతుందన్నారు. జిల్లాలో దేశీయ పత్తి రకాలైన సురక్ష, సూరజ్ అనే రెండు రకాల పత్తి పంటలు సాగు విస్తీర్ణం మరింత పెంచాలన్నారు. ఎఫ్.పి.ఓల (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్) ద్వారా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరగాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, జిల్లాలో పెద్ద ఎత్తున దేశీయ పత్తి పంట రకాల సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ విషయమై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పత్తి పంటలు సాగు చేయడం ద్వారా అంతర్ పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంటుందని, అంతర్ పంటలుగా జొన్న, కంది, సజ్జ, ఆకుకూరలు, గోంగూర, తదితర పంటలు సాగు చేయవచ్చని, దాని ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అంతర్ పంటల సాగు వల్ల నేల స్వభావం కూడా మారుతుందని, పంట ఉత్పత్తులు కూడా అధికంగా దిగుబడి వస్తాయని, బెట్టను తట్టుకుంటాయని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటలు దెబ్బ తినకుండా ఉంటాయని, ఇందుకు రైతులు కూడా మొగ్గు చూపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పత్తి పంట సాగును జిల్లాలో మరింత ప్రోత్సహించాలన్నారు. అధిక దిగుబడిని ఇచ్చే, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే దేశీయ పత్తి రకాలైన సురక్ష, సూరజ్ అనే పత్తి రకాలను అధికంగా సాగు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించే వంగడాలను రైతులకు అందించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల్లో సభ్యులంతా ఆడపిల్లలను బాగా చదివించాలని, వారు ఉద్యోగం చేసుకుని సొంత కాళ్ల పైన నిలబడేలా చూడాలని, ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ప్రకృతి వ్యవసాయం సిటిఐట డీపీఎం లక్ష్మ నాయక్, తహసీల్దార్ ఉషారాణి, వ్యవసాయ అధికారి మల్లేశ్వరి, బెటర్ కాటన్ ప్రొడక్ట్ డైరెక్టర్ దినేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పి ఎం ఈ జి పి, పథకం కింద నిరుద్యోగ యువతకు విరివిగా రుణాల అందజేయాలి.

-పరిశ్రమలస్థాపనకు ప్రోత్సాహం

-ఎం ఎస్ ఎం,ఈ సర్వే పనులు వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 09:** ఎంఎస్ ఎం ఈ సర్వే పనులు వేగవంతం చేయాలని అలాగే జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిస్టిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలి, ఎలాంటి పెండింగ్లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు పరిశ్రమల శాఖ తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అలాగే జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు నిర్ణీత గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 10 పరిశ్రమల కు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో, పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3994ఆమోదాలు/అనుమతుల జారీ కోసం వ్యవస్థాపకులు దరఖాస్తు చేసుకున్నారు. 3994లో 3883 ప్రతిపాదనలు సమర్థులైన ఆంథూరిటీలచే ఆమోదించబడ్డాయి మరియు 51 తిరస్కరించబడ్డాయి. పరిధిలో 10 ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయి పేర్కొన్నారు డిపార్ట్‌మెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఆధ్వర్యంలో -10 పెండింగ్లో ఉన్నాయి వాటిని జనవరి 31వ తేదీ లోపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భజల విభాగంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అర్హత జాబితా సిద్ధం చేయాలని తెలిపారుపరిశ్రమలకు సంబంధించి రాయితీల్లో ఎలాంటి పెండింగ్లో పెట్టుకోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు.20 యూనిట్లు ఆమోదించడం జరిగిందని తెలిపారు, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, జీఎస్టీ రాయితీ, పవర్ రాయితీ కల్పించడం జరిగిందని కమిటీలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. పి ఎం ఈ జి పి, కింద జిల్లాలోని బ్యాంకులు మంజూరు చేసి మార్జిన్ మనీ కోసం పెట్టిన క్లైములను కేవీఐ సి,వారు వెంటనే విడుదల చేయవలసిందని తెలిపారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పి ఎం ఈ జి పి,యూనిట్ల వారికి 3 పార్టీ పరిశీలించి మార్జిన్ మనీ పరిశ్రమల వారికి విడుదల చేయవలసి ఉందని తెలిపారు పీఎం ఈజీ పి, పథకంలో నిరుద్యోగులైన యువతను ప్రోత్సహించి పరిశ్రమలు స్థాపించడానికి 20 లక్షల నుంచి 50 లక్షలు రూపాయలు వరకు కేంద్ర ప్రభుత్వం రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ పథకంపై నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహల్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , నాబార్డ్ ప్రతినిధి అనురాధ. కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కి ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# ఆశ కలిగించి, ఆవిర్నైన 'భగవత్' బోధ!

దేశ మత సామరస్యం, ఆధ్యాత్మిక వైవిధ్యం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ చూడని సంక్షోభాన్ని, దాడిని ఎదుర్కొంటున్న సమయంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) అధినేత వాటికి ప్రాణం పోసినట్టు మాట్లాడారు. మసీదుల కింద హిందూ ఆలయాలను వెతికి వివాదాలు రేకెత్తించడం మానుకొమ్మని ఆయన తన అనుచర గణాలకు పిలుపు ఇచ్చారు. గత డిసెంబరు 19న పూణేలో ఒక సభలో మాట్లాడుతూ భగవత్ ఈ హితబోధ చేశారు. దీనికి దేశంలోని సెక్యులర్‌వాదులు ఎంతో హర్షించారు. మైనారిటీ మతాల పెద్దలు కూడా సంతృప్తి చెందారు. నవశకం ప్రారంభం కాబోతోందా అనే ఆశాభావ వాతావరణం కనిపించింది. అయోధ్య వివాదాస్పద స్థలం హిందూ సంస్థలకు, బాలరాముడికి చెందాలంటూ 2019లో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానితో ఆ స్థలంలో బ్రహ్మాండమైన రామ మందిర నిర్మాణం జరిగింది. మొన్నటి లోక్‌సభ ఎన్నికలకు ముందు దాని మహా ప్రారంభోత్సవం జరిగింది. ఈ చర్యతో లోక్‌సభలో 400 స్థానాలు గెలుచుకుంటామని ఆశించిన బీజేపీకి 240 సీట్లే వచ్చిన సంగతి తెలిసిందే. ప్రజలు ఎల్లకాలం ఆలయ సెంటిమెంట్లకు, పరమత ద్వేషానికే ప్రాధాన్యం ఇస్తారనే భ్రమలు వదులుకోవాలని, ప్రజల జీవన సమస్యలను పాలకులు పట్టించుకోనప్పుడు కేవలం విగ్రహ పుష్టితో ఓట్ల వృష్టి ఎంతోకాలం సాగదని ఈ ప్రజా తీర్పు హెచ్చరించింది. అయితే ఊతకర్రల మీద ఆధారపడి అధికారంలోకి వచ్చినా హిందుత్వ ఎజెండాను పూర్తిస్థాయిలో అమలుపరచడానికి బీజేపీ పాలకులు వెనుకాడటం లేదు. అయోధ్య విజయంతో బలం పుంజుకున్న పరివార్ శక్తులు ముస్లింలపై ద్వేషాన్ని రగిలించే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్లోని సంభాల్ జిల్లాలో గల షాహీ జామా మసీదుపై తాజాగా వివాదం లేవదీశారు. అక్కడ అంతకు పూర్వమున్న హరిహర ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి బాబర్ 1526లో ఆ మసీదును నిర్మించాడని స్థానిక కోర్టుకు వెళ్లారు. మసీదు సర్వేకి సంభాల్ కోర్టు గత ఏడాది నవంబర్ 19న ఆదేశించింది. అదే రోజు జిల్లా అధికారుల పర్యవేక్షణలో సర్వే నిర్వహించారు. రెండవసారి సర్వేకి నవంబర్ 24న అధికారులు తమ సిబ్బందితో వెళ్లడంతో మసీదును కూల్చివేయడానికి వచ్చారనే భయం కమ్ముకొని పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకున్నారు. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగారు. ఆ ఘర్షణల్లో అయిదుగురు దుర్మరణం పాలయ్యారు. మసీదులు, దర్గాల కింద ఆలయాలున్నాయని, వాటి పునరుద్ధరణకు ఆదేశించాలని కోరుతూ హిందూ సంస్థలు స్థానిక కోర్టులకు ఎక్కితే, కొన్ని కోర్టులు అటువంటి మసీదులపై సర్వేకి ఆదేశించాయి. వారణాసిలో 1670లో నిర్మించిన గ్యాన్‌వాపి మసీదు వివాదం ఇందులో ముఖ్యమైనది. దీని కింద విశ్వనాథుని ఆలయం ఉందని ఆలయ పునరుద్ధరణ శక్తులు వాదిస్తున్నాయి. 1669లో ఔరంగజేబు ఆదేశాలపై అక్కడి విశ్వనాథ ఆలయాన్ని కూల్చివేసి ఆ శిథిలాల మీద మసీదు నిర్మించారన్నది వారి వాదన. మసీదు దక్షిణ భాగంలో పూజలు చేసుకోడానికి స్థానిక న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులతో క్షణం జాగు చేయకుండా అక్కడ ఆరాధన ప్రారంభించారు. ఇది 2024 ఫిబ్రవరి 1న జరిగింది. అందుకు నిరసన సంకేతంగా ఆ మరుసటి రోజు శుక్రవారం నాడు అసాధారణ స్థాయిలో 3000 మంది ముస్లింలు ఆ మసీదులో ప్రార్థనకు హాజరయ్యారు. గ్యాన్‌వాపికి కూడా బాబ్రీ మసీదుకు కలిగిన పరిస్థితే కలుగుతుందని వారు భయపడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో కృష్ణుడి గుడిని కూల్చివేసి ఔరంగజేబు అక్కడ షాహీ దర్గాను కట్టాడన్నది మరో వివాదం. ఈ వివాదాలు దేశంలో మత సామరస్యాన్ని దారుణంగా దెబ్బ తీస్తూ ఎక్కడికక్కడ మందుపాతరలను సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో%-% నాయకులం అయిపోవాలనే అత్యాశతో మసీదుల కింద శివలింగాల కోసం వెతకడం మానుకోండని మోహన్ భగవత్ హెచ్చరించడం బాగుంది. 'ప్రతి రోజూ ఒక కొత్త వివాదాన్ని రేకెత్తిస్తుంటే దానిని ఎలా అనుమతిస్తారు? ఇది ఇలా కొనసాగడానికి వీల్లేదు. మనం కలిసి బతకగలమని చూపించాలి,' అని కూడా భగవత్ హితవు చెప్పారు. 'ప్రపంచానికి శాంతి సామరస్యాలు కావాలి, భారతదేశం తన భిన్నత్వంలో ఏకత్వ సంప్రదాయాన్ని, అందరినీ కలుపుకొనిపోయే సమ్మిళిత తత్వాన్ని ప్రదర్శించి విశ్వగురువుగా నిరూపించుకోవాలి' అని కూడా అన్నారు ఆయన. భగవత్ పూణే ప్రసంగం సద్దుమణగకముందే ఆర్ఎస్ఎస్ సోదర సంస్థలు తాము అందుకు అంగీకరించబోమని కరాఖండిగా స్పష్టం చేశాయి. మతసంబంధ విషయాల్లో మతసంస్థలే నిర్ణయం తీసుకోవాలి కాని ఆర్ఎస్ఎస్ కాదని అఖిల భారతీయ సంత్ సమితి దృఢంగా ప్రకటించింది. మత నాయకుల నిర్ణయాలను ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లు గౌరవించాలని కూడా సంత్ సమితి స్పష్టం చేసింది.

# ఆంధ్రాకు అండ

మీ సంకల్పానికి మా సహకారం.. ప్రధాని భరోసా

ఆంధ్రుల ఆశయాల సాధనకు తోడ్పడతాం

బాబు 'విజన్ 2047'కు సంపూర్ణ మద్దతు

ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాలకు ఏపీ కేంద్రంగా మారుతోంది

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కేంద్రం మద్దతిస్తుంది

దేశంలో రెండు హైడ్రోజన్ హబ్‌లు.. ఏపీలో ఒకటి

దక్షిణ మధ్య రైల్వే జోన్‌తో రాష్ట్ర ప్రగతికి ఊతం

విశాఖ సభలో ప్రధానమంత్రి మోదీ భరోసా

రూ.2.08 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం




విశాఖపట్నం, : ఆంధ్రప్రదేశ్ ఆశయాల సాధనకు కేంద్రంలోని తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. చంద్రబాబు 'విజన్-2047'కు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తొలిసారి విశాఖపట్నానికి వచ్చిన మోదీ రూ.2.08 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. విభజన హామీల్లో కీలకమైన విశాఖపట్నం రైల్వేజోన్‌తోపాటు గ్రీన్ హైడ్రోజన్ హబ్, బల్క్ డ్రగ్ పార్క్‌లకు శంకుస్థాపన చేశారు. పలు రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ ప్రసంగించారు. 'ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి నా కృతజ్ఞతలు. మీపట్ల నాకున్న అభిమానం చూపించే అవకాశం ఇప్పుడు లభించింది. ముందుగా సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామికి నమస్కారం' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత హిందీలో మాట్లాడారు. "60ఏళ్ల తర్వాత కేంద్రంలో మూడోసారి వరుసగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైంది. రాష్ట్రంలో ఎన్డీయేకు భారీ విజయాన్ని కట్టబెట్టారు. విశాఖపట్నంలో అద్భుత స్వాగతం, రోడ్డు పొడవునా ఆశీర్వాదం ఇవ్వడం సంతోషంగా ఉంది" అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు మాట్లాడిన చంద్రబాబు తన ప్రసంగంలో సిక్స్‌లు కొట్టారని, ఆయన ఒక్కో మాటలో అంశాన్ని గుర్తుంచుకుంటానని తెలిపారు. ఆంధ్రుల ఆకాంక్షలను చంద్రబాబుతో కలిసి నెరవేరుస్తానని మోదీ మాటిచ్చారు. రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తాయన్నారు. 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మా విజన్. ఆంధ్రుల సేవ మా సంకల్పం. 2047నాటికి రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్న విజన్‌తో చంద్రబాబు శ్రమిస్తున్నారు. ఈ ప్రయాణంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి భుజం కలిపి తోడుగా నిలుస్తుంది" అని మోదీ ప్రకటించారు.

### కొత్త శిఖరాలకు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రధాని తెలిపారు. "విశాఖపట్నంలో ఈ రోజు 2లక్షల కోట్లకు పైగా నిధులతో ప్రాజెక్టులు ప్రారంభించాం. దీంతో రాష్ట్రాభివృద్ధి కొత్త శిఖరాలకు చేరుతుంది. ఇక్కడి ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ప్రగతిశీలకంగా మారింది. ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ సరికొత్త కేంద్రంగా మారుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే గ్రీన్ హైడ్రోజన్ వైపు అడుగులు వేస్తున్నామన్నారు. 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రారంభించామని... రెండు కేంద్రాల్లో ఒకటి విశాఖకు కేటాయించామని చెప్పారు. భవిష్యత్తులో హైడ్రోజన్ ఉత్పత్తిలో విశాఖపట్నం ప్రపంచంతో పోటీ పడుతుందని, గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు అపారంగా ఉంటాయని ప్రధాని తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో హబ్ ఏర్పాటు చేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పెట్టుబడులకు అనుకూలమైన మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటని తెలిపారు. "రాష్ట్రం పెట్టుబడిదారులకు అనుకూలం. ఫార్మా రంగానికి ఉపయోగం. ఎన్డీయే ప్రభుత్వం పట్టణీకరణ, పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇస్తుంది. అందులో భాగంగా క్రిస్‌సిటీ ఏర్పాటు చేస్తున్నాం. చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగమైన ఇందులో భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది వేల కోట్ల పెట్టుబడులకు కేంద్రం కాబోతోంది" అని ప్రధాన మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ఇప్పటికే తయారీ రంగం దూసుకుపోతోందని, ఉత్పత్తి రంగంలో దేశంలో అగ్రస్థానంలో నిలబడేలా రాష్ట్రానికి మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సెల్‌ఫోన్ల తయారీలో ప్రపంచంలోనే ఉన్నతమైన స్థానంలో భారత దేశం ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

### రైల్వే జోన్‌తో...

విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేశామని... ప్రత్యేక జోన్ కావాలన్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతోందని ప్రధాని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రైల్వేజోన్ ఎంతో కీలకం. వ్యవసాయ, వ్యాపార, పర్యాటక రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ఏపీలో వందశాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ జరిగింది. వందే భారత్ రైళ్లతోపాటు అమృత్ భారత్ సర్వీసులు రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మౌలిక సదుపాయాల విప్లవంతోపాటు మెరుగైన కనెక్టివిటీతో ఏపీ ముఖచిత్రం మారబోతోంది. ఇప్పుడు ప్రారంభించిన పనులు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతాయి" అని ప్రధాని పేర్కొన్నారు. 'బ్లూ ఎకానమీ'ని (సముద్ర వాణిజ్యం) మిషన్ మోడ్‌లో వినియోగించుకుంటామని ప్రధాని తెలిపారు. ఏపీలో మత్స్యకారుల ఆదాయం పెరిగేందుకు నిబద్ధతతో పని చేస్తున్నామని అన్నారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, సముద్రంలో రక్షణ కోసం చర్యలు చేపట్టామన్నారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో అందరినీ కలుపుకొని వెళ్తామన్నారు. "అభివృద్ధి అన్ని రంగాల్లో జరగాలి. ఫలాలు అందరికీ అందాలి. నేడు ప్రారంభించిన ప్రాజెక్టులు ఏపీ ప్రజల భవిష్యత్తు, శ్రేయస్సుకు తోడ్పాడు అందించబోతున్నాయి' అంటూ ప్రసంగాన్ని ముగించారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



తాడేపల్లి: తిరుపతి తొక్కిసలాట ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీవారి భక్తులు మృతి చెందడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచార కరమని అన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న భక్తులు త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.

కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వరస్వామి దర్శన టోకెన్లు ఇవ్వడానికి అధికారులు తిరుపతిలో ఏర్పాట్లు చేశారు. అయితే భక్తులు భారీగా తరలి రావడంతో టోకెన్లు జారీ చేసే కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈతోపులాటలో ఆరుగురు భక్తులు మరణించారు. తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తిరుపతి ఆలయ చరిత్రలోనే ఇది తొలిసారి. ఇదివరకు కొన్ని చిన్న చిన్న తొక్కిసలాటలు జరిగాయి కాని ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదు.

ఈ ఘటన తెలియగానే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ సంఘటనపై ఆరా తీశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటన జరగడంతో సీఎం చంద్రబాబు ఇవాళ(గురువారం) తిరుపతిలో పర్యటించనున్నారు. రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని సీఎం చంద్రబాబు పరామర్శించనున్నారు.

# కార్యకర్తలను పట్టించుకోండి!

మంత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్యేల తీరుపై కార్యకర్తలు హ్యాపీగా లేరు

అందరూ పనితీరును మెరుగుపరచుకోవాలి.. సంక్షేమ కార్యక్రమాల అమలు బాగుంది

ప్రచారం ప్రజల్లోకి వెళ్లేలా పీసీసీ చూడాలి.. పీఏసీ భేటీలో కేసీ వేణుగోపాల్ నిర్దేశం

నెలలో కమిటీల నిర్మాణం.. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి పీఏసీ నిర్ణయం



హైదరాబాద్,: "అధికారం వచ్చి ఏడాది గడిచింది. మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఇకనైనా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు న్యాయం చేయండి.. వారిని కాపాడుకోండి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి వారికి అవకాశం కల్పించండి" అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని, వారి పనితీరుకు సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని అన్నారు. మంత్రుల పనితీరు పట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల పార్టీ కార్యకర్తలూ సంతోషంగా లేరని తెలిపారు. దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గాంధీభవన్‌లో వారానికోసారి నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమాన్ని జిల్లాల్లోనూ నెలకోసారి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు దగ్గర కావాలన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వివరించగా.. వాటి అమలుతీరుపై వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంలేదని, పార్టీ సోషల్ మీడియా వింగ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణను అమలు చేయాల్సిందిగా పీసీసీకి సూచించారు. ఇక 2025 సంవత్సరాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణ సంవత్సరంగా తీసుకోవాలని వేణుగోపాల్ అన్నారు. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.ఆయన సూచన మేరకు నెల రోజుల్లో ఈ కమిటీలను వేయాలని, త్వరితగతిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని పీఏసీ నిర్ణయించింది. ప్రతి నెలా పీఏసీ సమావేశం నిర్వహించాలన్న నిర్ణయమూ జరిగింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, లేదంటే ఆ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పీఏసీ సమావేశంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాదిపాటు సంవిధాన్ బచావ్ కార్యక్రమాలు తీసుకోవాలని ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్.. పీఏసీలో వివరించారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయితే ఈ నెల 26 నుంచి 28 మధ్యలో హైదరాబాద్‌లో సంవిధాన్ బచావ్ ర్యాలీని నిర్వహిస్తామని, దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ సమయం ఇవ్వాలని పీఏసీ సభ్యులు కోరారు.

# ఒకే ఓవర్‌లో 7 బౌండరీలు.. బాదుడుకు కేరాఫ్ అడ్రస్




ఒకే ఓవర్‌లో మూడ్నాలుగు ఫోర్లు కొట్టడం కామనే. 6 బంతుల్లో 6 బౌండరీలు కొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఒక బ్యాటర్ మాత్రం సింగిల్ ఓవర్‌లో ఏకంగా 7 ఫోర్లు బాదేశాడు. బౌలర్ బెండు తీశాడు. బౌలర్ అమాంతం బౌండరీ నుంచి పరిగెత్తుకురావడం, బంతులు వేయడం.. బ్యాటర్ బుల్లెట్ పేస్‌తో దాన్ని మళ్లీ బౌండరీ లైన్‌కు పంపడం.. ఆ ఓవర్ మొత్తం ఇదే తంతు. ఎక్కడ వేసినా, ఎంత వేగంతో వేసినా, లైన్ అండ్ లెంగ్త్ మార్చినా పిచ్ మీద పడిన వెంటనే దాన్ని ఫోర్ లైన్‌కు పంపిస్తూ ఆశ్చర్యపరిచాడా బ్యాట్స్‌మన్. మరి.. ఎవరా ఆటగాడు? ఏ మ్యాచ్‌లో ఇది చోటుచేసుకుంది? అనేది ఇప్పుడు చూద్దాం..

**వాటే ఫీట్!**

విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతం చోటుచేసుకుంది. తమిళనాడు-రాజస్థాన్ మధ్య జరుగుతున్న ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సింగిల్ ఓవర్‌లో ఏకంగా 7 బౌండరీలు నమోదయ్యాయి. తమిళనాడు ఇన్నింగ్స్ సమయంలో అమన్ సింగ్ వేసిన రెండో ఓవర్‌లో తొలి బంతి వైడ్‌గా వేయగా అది బౌండరీ వెళ్లింది. ఆ తర్వాతి 6 బంతులను ఫోర్లుగా మలిచాడు తమిళనాడు బ్యాటర్ ఎన్ జగదీశన్. వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీకి తరలించాడు. గ్రౌండ్ నలుమూలలా షాట్లు కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్స్.. వాటే బ్యాటింగ్ అంటూ అతడ్ని మెచ్చుకుంటున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ 267 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఛేజింగ్ మొదలుపెట్టిన తమిళనాడు ఇప్పుడు 32 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 167 పరుగులతో ఉంది. జగదీశన్ 52 బంతుల్లో 65 పరుగులు చేసి ఔట్ అయ్యాడు.

# టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా రోహిత్ శర్మ..



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. వరుసగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల్లో భారత్ ఓడిపోవడం, హిట్‌మ్యాన్ అటు సారథిగా, ఇటు బ్యాటర్‌గా అట్టర్ ఫ్లాప్ అవడంతో అతడిపై విమర్శల జడివాన కురుస్తోంది. రోహిత్ పనైపోయింది.. ఇక అతడ్ని టీమ్‌లో నుంచి తీసేయండనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. హిట్‌మ్యాన్ గౌరవప్రదంగా పక్కకు జరిగి.. కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో రోహిత్‌ను టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా నియమించడం హాట్ టాపిక్‌గా మారింది. చాంపియన్స్ ట్రోఫీ-2025 నుంచి కోచ్‌గా పగ్గాలు చేపట్టాలని ఆదేశించారు. అసలు రోహిత్ ఫీల్డింగ్ కోచ్‌గా రావడం ఏంటి? అతడు రిటైర్మెంట్ కాలేదు.. అప్పుడే కోచింగ్ రెస్పాన్సిబిలిటీస్ తీసుకోవడం ఏంటి? అనేదేగా మీ సందేహం. దాని గురించి ఇప్పుడు క్లారిటీగా తెలుసుకుందాం..

**అప్పటినుంచి బాధ్యతలు!**

దివ్యాంగుల చాంపియన్స్ ట్రోఫీ 2025కి త్వరలో తెరలేవనుంది. జనవరి 12 నుంచి ఈ మెగా టోర్నీ జరగనుంది. శ్రీలంకలోని కొలంబో వేదికగా ఈ టోర్నీలోని మ్యాచులను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనే భారత జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా రోహిత్ శర్మను నియమించారు. టీమిండియా కెప్టెన్ హిట్‌మ్యాన్.. ఈ రోహిత్ ఒకరు కాదు. ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపికైన రోహిత్ కూడా గతంలో ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం గమనార్హం. 2019 నుంచి 2020 మధ్య అతడు భారత జట్టు తరఫున ఇంటర్నేషనల్ లెవల్‌లో అదరగొట్టాడు. అయితే గాయం కారణంగా అతడు క్రికెట్ ఆడటం మానేశాడు. ఆ తర్వాత సైడ్‌ఆర్మ్ స్పెషలిస్ట్‌గా, ఫీల్డింగ్ కోచ్‌గా కొత్త కెరీర్‌ను మొదలుపెట్టాడు.

# చాంపియన్స్ ట్రోఫీ భారత్‌దే.. మనల్ని ఎవడ్రా ఆపేది..

వన్డేల్లో వరల్డ్ కప్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మక టోర్నీగా చాంపియన్స్ ట్రోఫీని చెప్పొచ్చు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలవాలని టాప్ టీమ్స్ ఉవ్విళ్లూరుతుంటాయి. ఐసీసీ టోర్నీల్లో రుబాబు చూపించే ఆస్ట్రేలియా కూడా మెగా కప్పుపై కన్నేసింది. టీ20 ప్రపంచ కప్-2024ను మిస్ అవడంతో.. చాంపియన్స్ ట్రోఫీని గెలుచుకొని తమ ఆధిపత్యాన్ని మళ్లీ చాటాలని భావిస్తోంది. అయితే టీమిండియా ఫ్యాన్స్ మాత్రం రాసిపెట్టుకోండి.. ఈసారి కప్పు రోహిత్ సేనదే అంటున్నారు. దీనికి బలమైన కారణం కూడా చెబుతున్నారు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

**అసలైనోడే దూరం!**

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలిచి ఫుల్ జోష్‌లో ఉన్న ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శ్రీలంక సిరీస్‌కు దూరమయ్యాడు. పర్సనల్ రీజన్స్‌తో అతడు ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండటం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఈ సిరీస్ జరిగే టైమ్‌కు కమిన్స్ భార్య డెలివరీ ఉండటంతో అతడు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యాడట. అయితే కమిన్స్ లంకకు వెళ్లకపోవడానికి మెయిన్ రీజన్ అది కాదు. చీలమండ గాయం తగ్గకపోవడంతోనే అతడు ఈ సిరీస్‌కు దూరంగా ఉండాలని ఫిక్స్ అయ్యాడు. ఈ విషయాన్ని స్వయంగా ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలియజేశాడు. కమిన్స్ గాయం తీవ్రత ఎంతో తెలుసుకునేందుకు త్వరలో స్కానింగ్ చేస్తారని వ్యాఖ్యానించాడు. దీంతో కమిన్స్ చాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండటం కష్టంగా కనిపిస్తోంది.

**కప్పు మనదే!**



గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే చాంపియన్స్ ట్రోఫీకి కమిన్స్ పూర్తిగా దూరమయ్యే ఛాన్స్ ఉందని ఇంగ్లీష్ మీడియాలో వినిపిస్తోంది. ఇది తెలిసిన భారత అభిమానులు ఈసారి చాంపియన్స్ ట్రోఫీ మనదేనని బల్లగుద్ది చెబుతున్నారు. వైట్‌బాల్ క్రికెట్‌లో రోహిత్ సేన చాలా బాగా ఆడుతోందని అంటున్నారు. వన్డే ప్రపంచ కప్-2023 ట్రోఫీ కొంచెంలో మిస్ అయిందని.. రన్నరప్‌గా నిలిచామని, కానీ పొట్టి వరల్డ్ కప్-2024ను భారతే సొంతం చేసుకుందని గుర్తుచేస్తున్నారు. వన్డేల్లో మన టీమ్ బలంగా ఉందని.. మిగతా జట్ల కంటే ఆసీస్‌తోనే మనకు పోటీ అని, అలాంటి టీమ్ కెప్టెన్ కమిన్స్ లేకపోతే ఇంక భారత్‌కు ఎదురులేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత్ ఖాతాలో మరో ఐసీసీ ట్రోఫీ చేరడం ఖాయం.. రాసిపెట్టుకోండి అంటున్నారు.

# వెన్నునొప్పి సమస్యపై న్యూజిలాండ్ సర్జన్‌ను సంప్రదించిన జస్ప్రీత్ బుమ్రా!




న్యూజిలాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవాన్ సచౌటెన్‌ను సంప్రదించిన స్టార్ పేసర్

బీసీసీఐ వైద్యులతో మాట్లాడుతున్న కివీస్ వైద్యుడు

బుమ్రా పరిస్థితిపై అతిత్వరలోనే సెలక్టర్లకు సమాచారం ఇచ్చే అవకాశం

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు అందుబాటులో ఉండడంపై సందిగ్ధత కొనసాగుతోంది. ఇటీవలే ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టులో వెన్నునొప్పి బారినపడడం ఈ ఆందోళనలకు కారణమవుతోంది. వెన్నునొప్పి సమస్యపై న్యూజిలాండ్‌కు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవాన్ సచౌటెన్‌ను బుమ్రా సంప్రదించినట్టు తెలుస్తోంది. బీసీసీఐ మెడికల్ టీమ్‌తో డాక్టర్ రువాన్ మాట్లాడుతున్నారని, సమస్య తీవ్రతపై బీసీసీఐ సెలక్టర్లకు అతిత్వరలోనే సమాచారం అందివ్వనున్నారని 'హిందుస్థాన్ టైమ్స్' పేర్కొంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయనున్న 15 మంది ఆటగాళ్ల జాబితాలో బుమ్రా పేరు ఉండే అవకాశం ఉందని, అయితే ఎలాంటి నొప్పి లేకుంటేనే అతడు తుది జట్టులో కొనసాగుతాడని కథనం విశ్లేషించింది.

**కెప్టెన్సీ బాధ్యతలు బుమ్రాపై భారం: మహ్మద్ కైఫ్**

రోహిత్ శర్మ వారసుడు జస్ప్రీత్ బుమ్రా అని, కెప్టెన్సీ బాధ్యతలు అతడికే దక్కబోతున్నాయంటూ జోరుగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్సీ బాధ్యతలు బుమ్రాకు భారంగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశాడు. ఫిట్‌నెస్‌తో పాటు దీర్ఘకాలం క్రికెట్‌లో కొనసాగడం ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డాడు. బుమ్రాకు ఫుల్ టైమ్ కెప్టెన్సీని అప్పగించడం తప్పిదం అవుతుందని, ఈ విషయంలో బీసీసీఐ ఒకటికి రెండు సార్లు ఆలోచించాలని కైఫ్ సూచించాడు. ఫిట్‌గా ఉండడం, వికెట్లు తీయడంపై మాత్రమే బుమ్రా దృష్టిసారించాలని సూచించాడు.

# స్టేడియాల పునరుద్ధరణ పనులపై ఐసీసీ నిఘా..!



వచ్చే నెలల్ చాంపియన్స్ ట్రోఫీలోని మ్యాచులకు ముందు టీమిండియా దుబాయిలో ప్రాక్టీస్ మ్యాచులు ఆడనున్నది. ప్రస్తుతం ఐసీసీ ప్రాక్టీస్ మ్యాచులకు సంబంధించిన షెడ్యూల్‌తో పాటు నాలుగు వేదికల్లో సదుపాయాల కల్పనపై పని చేస్తున్నది. అదే సమయంలో పాకిస్థాన్‌లో మూడు స్టేడియాల్లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులపై ఐసీసీ నిఘా వేసింది. పలు మీడియా నివేదికల ప్రకారం.. ప్రస్తుతం స్టేడియాల పునర్నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ వరకు పనులు పూర్తయ్యేది అనుమానమేనని పలు నివేదికలు పేర్కొన్నాయి. ఐసీసీ సభ్య బృందం ఇప్పటి వరకు స్టేడియం పునర్నిర్మాణ పనులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఐసీసీ ఈవెంట్ కోసం కరాచీ, లాహోర్, రావల్పిండిలో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 1996 ప్రపంచ కప్ తర్వాత పాక్‌లో కీలకమైన టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండడం ఇదే తొలిసారి. అయితే, ఈ టోర్నీ సైతం హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్నది. టీమిండియా మ్యాచులు దుబాయి వేదికగా ఆడనున్నది. అయితే, స్టేడియాల పునర్నిర్మాణ పనులపై వస్తున్న వార్తలను పీసీబీ తోసిపుచ్చింది. చాంపియన్స్ ట్రోఫీకి సన్నాహాలు జోరుగానే సాగుతున్నాయని పేర్కొంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం, కరాచీలోని నేషనల్ బ్యాంక్ స్టేడియం పునరుద్ధరణ పనులు గడువుకు ముందే పూర్తవుతాయని చెప్పింది. గడాఫీ స్టేడియంలో కొత్త కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారని.. దాంతో సీటింగ్ సామర్థ్యం 35000 వేలకు పెరుగుతుంది, 480 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పింది. స్టేడియంలో పునర్నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత.. జనవరి చివరి వారంలో స్టేడియం ప్రారంభించనున్నట్లు పేర్కొంది. కరాచీ స్టేడియంలో 350 ఎల్ఈడీ లైట్లు.. రెండు భారీ స్క్రీన్స్ ఏర్పాటు చేయడంతో పాటు 5వేలు అదనంగా సీటింగ్ సామర్థ్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రావల్పిండి స్టేడియంలోనూ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి మొదలుకానున్నది. ఇందులో ఎనిమిది జట్లు పాల్గొననుండగా.. రెండు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో 12 మ్యాచులు ఉంటాయి. ఆ తర్వాత సెమీ ఫైనల్స్, ఫైనల్ ఉంటుంది. భారత్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడుతుంది. ఇక దాయాది పాకిస్థాన్‌తో 23న తలపడనున్నది. భారత్ ఫైనల్‌కు చేరుకుంటే.. టైటిల్ మ్యాచ్ సైతం దుబాయిలోనే ఉంటుంది.

# 12 ఏండ్లలో అత్యల్పం

**మరింత దిగజారిన కోహ్లీ ర్యాంకు**

**రోహిత్ పరిస్థితి అధ్వాన్నం**



దుబాయ్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో పేలవ ఫామ్‌తో ఇంటా బయటా విమర్శలు ఎదుర్కుంటున్న భారత దిగ్గజ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తాజాగా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో మరింత దిగజారారు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్ జాబితాలో కోహ్లీ.. మూడు స్థానాలు దిగజారి 27వ ర్యాంక్‌కు పడిపోగా రోహిత్‌శర్మ 42వ స్థానంలో ఉన్నాడు. గడిచిన 12 ఏండ్ల కాలంలో టాప్-25లో లేకపోవడం కోహ్లీకి ఇదే తొలిసారి. 2012 డిసెంబర్‌లో కోహ్లీ చివరి సారిగా 36వ ర్యాంకులో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో పెర్త్ టెస్టు సెంచరీ మినహా మిగిలిన 8 ఇన్నింగ్స్‌లో కోహ్లీ చేసింది 90 పరుగులే. ఆఫ్‌స్టంప్ అవతల వెళ్తున్న బంతులను వేటాడి బలైన కోహ్లీ.. ఆసీస్ పేసర్ స్కాట్ బొలాండ్‌కు నాలుగు సార్లు ఇదే రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. ఇక గతేడాది స్వదేశంలో బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు ఆరో స్థానంలో ఉన్న రోహిత్ ర్యాంకు క్రమంగా దిగువకు పడిపోయింది. న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌ల సిరీస్ తర్వాత 26కు పడిపోయిన హిట్‌మ్యాన్ ర్యాంకు.. తాజాగా 42వ ర్యాంక్ వద్ద నిలిచింది. ఈ జాబితాలో టాప్-10లో నిలిచిన బ్యాటర్లలో

# అకిబ్ జావేద్‌ను చూసి గంభీర్ నేర్చుకోవాలట..?

# హెడ్‌కోచ్‌కు పాక్ మాజీ కెప్టెన్ బాసిత్ అలీ అడ్వైజ్..!




బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఆస్ట్రేలియా చేతిలో 3-1 తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. దాంతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుంచి వైదొలిగించింది. ఆస్ట్రేలియా వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది. జూన్‌లో ఇంగ్లాండ్ లార్డ్స్‌లో జరిగే దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడనున్నది. భారత జట్టు ఇప్పటి వరకు రెండుసార్లు ఫైనల్‌కు చేరింది. తొలిసారిగా టెస్టుల్లో ప్రదర్శన ఆకట్టుకోలేకపోవడంపై ఫైనల్ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో దాయాది పాకిస్థాన్ ఇప్పటి వరకు మూడు సైకిల్స్‌లో పాక్ తొలి మూడుస్థానాలు సైతం చేరుకోలేకపోయింది. ఆ దేశ మాజీలు టీమిండియాకు సలహాలు ఇస్తున్నారు. పాక్ ప్రస్తుత కోచ్ అకిబ్ జావేద్‌ను చూసి నేర్చుకోవాలని హెడ్‌కోచ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ బాసిత్ అలీ సూచించాడు. భారత క్రికెట్ జట్టులో సూపర్ స్టార్ సంస్కృతిని తొలగించాలని.. పాక్ జట్టులో జావేద్ అదే చేశాడని చెప్పుకొచ్చారు. గంభీర్ కోచింగ్‌లో టీం ఇండియా ప్రదర్శన అంత బాగాలేదని అలీ పేర్కొన్నారు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్, అలాగే ఆస్ట్రేలియాలోనూ ఓటమిపాలైంది. అదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో మధ్యలోనే బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది, నసీమ్ షాలను జావేద్ తొలగించాడని.. దాంతోనే ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను గెలిచిందని తెలిపాడు. గౌతమ్ గంభీర్ సైతం సరిగా రాణించని ఆటగాళ్లను తొలగించాలని.. స్థిరంగా ఆడేవారిని తీసుకోవాలని సూచించారు. సూపర్ స్టార్ సంస్కృతిని ముగించి.. వారికి ప్రత్యామ్నాయం లేదని భావించే స్థానంలో కొత్తవారిని తీసుకువచ్చి.. అందరూ సమానమేనని జావేద్ చేసి చూపించాడని మాజీ పాక్ కెప్టెన్ పేర్కొన్నాడు. పాక్ మాజీ కెప్టెన్ టీమిండియాకు సలహాలు ఇవ్వడంపై పలువురు మాజీలు విమర్శిస్తున్నారు. ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో ఉన్న తొమ్మిది జట్లలో పాక్ ఎనిమిదో స్థానంలో ఉన్నది. గత టెస్ట్ సైకిల్‌లో 12 మ్యాచుల్లో కేవలం నాలుగు మాత్రమే దాయాది గెలిచింది. ఆ దేశానికి 27.78పాయింట్లు ఉన్నారు. ఇదే సైకిల్‌లో టీమిండియా 19 టెస్టులు ఆడి.. తొమ్మిది గెలిచింది. ఎనిమిది మ్యాచుల్లో ఓటమి పాలు కాగా.. రెండు టెస్టులు డ్రా చేసుకుంది. ప్రస్తుతం టీమిండియా 50 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 63.73 పాయింట్ల శాతంతో రెండు, దక్షిణాఫ్రికా 69.44 పాయింట్లతో మొదటి స్థానంలో ఉన్నది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710